Regd No N. 45 / M 3813

విడిపత్రిక ౦-౧-౩

గోలకొండపత్రిక

౧౦౨౪౭౬ ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౭ ● హైదరాబాదు దక్కన్ శా. శ. ౧౮౬౪ చిత్రభాను నిజ జ్యేష్ఠ బ॥ ౮ (౩౩-౬-౧౩౫౧ఫ.) సోమవారము ● సంచిక ౧౫

సెబాస్టపోలులో జర్మనులు దూరుట

ఈజిప్టులో అలెగ్జాండ్రియాకు ౭౦ మైళ్ళ పడమట జర్మనులు

౧౫-వ జూను-౧౬ వ తేదినుండి జూలై ౧వ తేది వరకు వేర్వేరు కేంద్రములనుండివచ్చిన యుద్ధవార్తలిక్కడ వివరింప బడుచున్నవి-

జపాను యుద్ధము

మలయా, సింగపూరులు — జూలై నెల ౩ వ తేది న బ్రిటీషు పార్లమెంటు కామన్సు సభలో ప్రధాన మంత్రి చర్చిల్ గారు మలయా, సింగపూరులు బ్రిటీషువారి చేతులనుండి తొలగిపోవుటనుగురించి జనరల్ వేవెల్ గారు పంపినరిపోర్టును ప్రకటించుటకు నిరాకరించిరి-అదియుద్ధసమయములో ప్రకటించతగినది కాదనిరి-అది సైనికాధికారులకు తెలియుటకొరకు ఉద్దేశించబడెను కాని, దాని ప్రకటించినచో బ్రిటీషు సామ్రాజ్యమందంతటను ద్వేషము అధికముగా వ్యాపించుననిరి-వేవెల్ గారు పంపినపత్రికములఆధారముపై విచారణ చేయుటకు ప్రకటన యేదియు లేదనిరి-

చైనా — చైనాలో చేకియాన్గ్ కియాన్సి రాష్ట్రములలో ఇంకను యుద్ధము జరుగుచునేయున్నది- ఈ రెండురాష్ట్రములలో యుద్ధకార్యాలకు ముఖ్యమైనరైలుమార్గము, తూంగ్ లూ ఎక్కువగాగల ఈ ప్రాంతమంతయు జపానువారు కబ్జాచేసియున్నారని చైనీయులనుచున్నారు-ప్రపంచమందంతటను కలిసి లభించు టంగ్ స్టను లో నూటికి అరవైపాళ్లు చైనాలో లభించును-

చైనాలో లభించేదానిలో ఎక్కువభాగము కియాన్సి రాష్ట్రములో దొరకును. జపానీయసేనలిపుడు నాన్చాంగుపట్టణమునకు ౦౦ మైళ్ళ దూరములో కలవు- ఈ నాన్చాంగుఆ రాష్ట్రపు ప్రధాననగరముగు నాన్చాంగునకు ఆగ్నేయమున ౬౦ మైళ్లదూరములో నున్నది- ఇక్కడ పైనను చైనీయులు ఎదురువారుండుటవల్ల ఆ పట్టణమును జపానీయసేనలు నిలుపుకొనగలవా యనునది సందేహముగా నున్నది- టంగ్ స్టను లభించుప్రదేశములు నాన్చాంగునకు ఇంకనుదక్షిణమున దూరములో క్వాంటుంగు సరిహద్దుపైన నున్నవి-

ఇచేకియాన్గ్ రాష్ట్రమందు జపానీయసేనలు షాన్ ఖ్వాన్ నుండి రైలు వదిలిపెట్టుటకు ప్రయత్నించుచుండగా చైనీయసేనలచే వెనుకకు తరిమి వేయబడినవి కియాన్ చౌ అటికోదక్షిణముగనున్నాస్తం జపానీయసేనలు కొద్దిదూరము ముందుకుపోగలిగినవి-పోయాంగు సరస్సుయొక్క ఆగ్నేయతీరమునందుండుపోయాంగువద్ద జపానీయసేనలను కాలబలరక్షణతో దిగి, పోరాటము చేయుచున్నవి-

కియాన్సిరాష్ట్రమందే నాన్చాంగునకు దక్షిణమునను, హోనాన్ కు ఆగ్నేయమునను పోరాటము జరుగుచున్నది-నాన్చాంగువద్ద జపానీయసేనలకు సహాయసేనలు వచ్చిచేరినవి. ఇదేరాష్ట్రములో లిన్ చ్వాన్ రంగములో యుద్ధముజరుగుచున్నది

హొనాన్ రాష్ట్రములో లిన్చ్వాన్ రంగములో జపానుసేనలు జూను ౨౭ వ తేదిన లిన్చ్వాను ఈశాన్యమునందుచైనీయసేనలమీదికి రెండు పోయలుగాదాడులు చేసినవి-ఇవి మేహోలింగువద్ద నున్న జాహోవద్ద జపానీయసేనలపై దెబ్బల నువేయజాలుచున్నవి. షన్సిరాష్ట్రపు నైఋతిభాగమందు ఎల్లోనదిఒంపువద్ద పోరాటము జరుగుచున్నది-

షాన్సిరాష్ట్రములో ఆగ్నేయ భాగంలో లిన్చ్వాంగునకుసమీపములో ఒడు చైహాంగు కొండల నైఋతిభాగ పాదప్రదేశము కొరకై జపానీయసేనలు పోరాడుచున్నవి-

షన్సీ హోనాను రాష్ట్రములసరిహద్దువద్ద కొన్ని జపానీయ సైనికదళములు చైనీయులచుట్టబడి లో ఇరుక్కొనినవి

హోనాను రాష్ట్రములో చైహాంగు కొండల ఆగ్నేయభాగమున జపానీయసేనలు విమానములచే ...

... మికోయబడినవి-ఈరాష్ట్రమందు నైఋతిభాగమందు జపానీయులు అక్కడక్కడ క్రొత్త పోరాటములను ప్రారంభించినారు- హైహాన్గుపర్వతశ్రేణియొక్క నైఋతిభాగపు పాదమువద్దనుండు జపానీయ సేనలు హొచియాన్గ్ రైలు బాటయొక్క పడమటి భాగమునందు షి మవుఫోజా అనుస్థానముపై ప్రపోవుచు, జూను ౨౭ వ తేదిన చైనీయసేనలనుకలసి పోరాడినవి- హోనాను ఉత్తరభాగమందు లిన్హ్సియన్ కు నైఋతిదిశలో చైనావారి సేనలుముందుకుపోయి కొన్ని జపానీయస్థానములను పట్టుకొనగలిగినవి,

క్వాన్గటున్గ రాష్ట్రములో క్వాన్గసికు పశ్చిమమున పోరాటము విజృంభించినది-

చేకియాన్గ రాష్ట్రములో జపానీయసేనలు లిషూలునుండి ఏమాత్రము ముందుకు పోజాలకే దు-

జూలై ౧వ తేది చున్కిన్గు నుండి వెలువడినవార్తలో విశేషములిట్లున్నవి- జూలై ౧ వ తేదివరకు చేకియాన్గు ఈశాన్యమున చైనీయసేనలమీద దెబ్బ వేయుటకు వచ్చిన జపానీయులను చైనీయసేనలు వెనుకకుతరిమి వేసినవి-కియాన్సి రాష్ట్రములో జపానీయసేనలు రైలుబాటలో చైనీయులు నిరసనగా గొట్టిపరం మైళ్ళ భాగమును మరలవేసిరైలునంత యేను ఆక్రమించుకొనుటకై పడమటిముఖముగా పోవుచున్నవి. నాన్చాన్గునకు ౦ మైళ్ళఆగ్నేయమున నుండుకిన్హ్సిన్గ్ రైలుబాటను చైనీయులు ప్రవరాక్రమించినారు-ఇచ్చేచుండి దక్షిణమునకు పోవు రైలుబాటవెంట జపానీయసేనలధికముగా నడచుచున్నవి-కొన్ని జపానీయసేనలు హాంకాంగ్ ప్రాంతానికి నడచుచుండుటమాడ ఉత్తరహోనాను రాష్ట్రంలోకి జపానీయసేనలు పోవుచున్నట్లున్నవి-త్సిన్పురైలుబాటయొక్క ఉత్తర భాగమును చైనీయులు ధ్వంసముచేయుచున్నారు- జూలై ౧వతేదిన చైనీయవిమానాలు ఉత్తరహోనాను రాష్ట్రంలో హాంకౌ రోగాకు వద్ద జపానీయ సైనికస్థానాల పై బాంబులను వేసినవి-

చైనావిమానదళానికి సహాయము చేయుటకై అమెరికానుండివచ్చినట్టివారు కొద్దికాలములో చైనాలో పనిచాలించుకొని వెళ్ళిపోగలరని జూను ౩౦ వ తేదిన డాక్టర్ టీ-యుఫ్-చియాన్గ్ అను చైనాప్రభుత్వప్రతినిధి తెలిపినాడు-

ఆస్ట్రేలియా — న్యూగినీ రేవులగు సాల మూవా మీదికి జూను ౨౭ వ తేది రాత్రి ఆస్ట్రేలియా పక్షమువారి భూ ఎరసేనపోయి అక్కడి జపానీయ సేనలకు నష్టములను కలిగించివచ్చినవి దీంతో ప్రతిక్రియగా జపానీయవిమానాలు కోయిమా టంమీదను, మచోమీదను బాంబులను వేసినవి గానినష్టమేమియు కలుగ లేదట- జూను ౩౦వ తేదిన జూన రాచౌ లమీదను జూలై ౧వ తేదిన పెలీలీవ్ సైమారులలోని కొండాని డిల్లీలమీదను ఆస్ట్రేలియాపక్షమువారి విమానాలు బాంబులను వేసినవి- జూలై ౧వ తేది కొండాని డిల్లీలమీదను లే, సాలమూవాలమీదను వేసినవి- ఒక జపానీయయుద్ధనౌక తగులబడినది-

ఇపుడు ఆస్ట్రేలియాలో అమెరికావారి విమానాలువచ్చి పనిచేయుచున్నకట-

ఫిలిప్పైను దీవులు - ఈదీవులలో సెబుపట్టణమందు గొరిల్లాయుద్ధముతో అక్కడి ప్రజలు జపానీయసేనలను శోధించుచున్నందువల్ల జపానీయులు ఆపట్టణమును ధ్వంసముచేసి నేలమట్టము చేసితిమని జపానీయ రేడియోలో తక్కినవారు అనుహెచ్చరికగానుండుటకై ప్రకటించినారట-

అమెరికావారివిమానాలు మధ్య పసిఫిక్ ప్రాంతములో జపానీయుల లాగరులందియున్న శత్రుదీవిపై బాంబులు ... ధ్వంసముచేసినట్టు

మిడ్వేయుద్ధంలో అథమపక్షము ౧౫౦౦౦ మందియైనను జపానీయసేనకుప బంధించినవారు నష్టులైయుండరని అమెరికా సైనికాధికారులు అంచనాకట్టినారు-

సమయమునిక్కినపుడు రష్యాపై దెబ్బతీయుటకై జపానీయసేనలు మాంచూరియాఉత్తరపు సరిహద్దుకు చేర్చబడుచున్నవట-

సయాం - సయాంజపానుకు లొంగిపోయి జపానుపక్షములో చేరినసంగతి తెలిసినది-అందుమీదట బ్రిటీషుప్రభుత్వమువారు తమదేశంలో ఉండే సయాంప్రభుత్వ రాయబారి కార్యాలయములోని ఉద్యోగులనందరినిఅరెస్టు చేసియుంచినారు-కాని సయాంనుండిబ్రిటనుకు చదువుకొనవచ్చియుండిన విద్యార్థులను చదువనిచ్చుచున్నారు-ఇవుడు సయాందేశమునుజపానునుండివిమోచనచేయుటకై ఒకఉద్యమము ఈవిద్యార్థులలో ప్రారంభము కానున్నదట-ఈవిద్యార్థులు ౭౦ మంది అందములోనున్నారు-

లిబియా

జూను౨౫ వ తేదిఉదయము జర్మనుసేనలు మెర్సా మాట్రూలో ప్రవేశించినట్లును, బ్రిటీషుసేనలు అక్కడినుండితూర్పుకు వెళ్లిపోయినట్లును గత ౨౯ లో మాదియుంటిమి అక్కడినుండిజర్మనుసేనలు సముద్రతీరమువెంటతూర్పుగాముందు సాగించినవి-జూను ౩౦వ తేదిన మెర్సామాట్రూకునఅక్కడినుండి ౭౦ మైళ్ళదూరమున్నచోట పూకాకునమధ్య పోరాటముజరిగెను-జర్మనుసేనలు ఏల్ డాబానుదాటి ఏల్ అమీనా వద్దబ్రిటీషుసేనలతో జూలై ౧వ తేదిఉదయము యుద్ధము ప్రారంభించినవి-ఇక్కడయుద్ధము ఘోరముగా జరుగుచున్నది- ఇంతవరకుబ్రిటీషుసేనలు జర్మను సేనలను వెనుకకుతరిమివేయగలిగినవి- ఏల్అమీనాఅలెగ్జాండ్రియా రేవునుండి ౭౦ మైళ్ళపడమటనున్నది- ఇపుడుయుద్ధముజరుగుచున్నప్రదేశము ఇరుకైనకనుమలోనున్నది- ఇక్కడినుండి అలెగ్జాండ్రియాకు రైలుబాట మంచిరోడ్డు పెంటు పోవును యుద్ధరంగమునకుఉత్తరభాగమునగలవు ఈయుద్ధభూమికిదక్షిణంలో కొండలెక్కువగానుండి నైలునదిసారప్రాంతము- నైలునది ప్రాంతమంతయునంగధ్వనులువినబడునంతదూరంలో నున్నది-

బ్రిటీషువారివిమానాలుజర్మనుసేనలవెనుకభాగముపై బాంబులను వేయుచు నష్టమును కలిగించుచున్నవి

ఈసారి తెలిసిన ఒకవిశేషమేమనగా జూను ౨౫ వ తేదినుండిఅచిన్లెక్ సేనాని బ్రిటీషుసేనలను నడిపించుచున్నాడు. టోబ్రూక్ పతనంవరకు బ్రిటీషుసేనలను నడిపించిన రిచీసేనాని ఆపనినుండి వదలుకొనినాడు-

సిరియానుండిన్యూజిలాండుసేనలు బ్రిటీషు సేనలకుసహాయార్థమువచ్చినవి అమెరికానుండి పెద్దసేనయొకటి బ్రిటీషువారిసహాయార్థము ఈజిప్టుకు చేరినదట- జర్మనులకుకూడ సహాయసేనలు ఆఫ్రికాలోని అల్జీరియాలోవచ్చిదిగి అక్కడినుండి రైలుమార్గముగా ట్రిపోలి సముద్రతీరమునకు చేరినవట-

అలెగ్జాండ్రియాపైప్రతిదినము శత్రువిమానాల దాడులు జరుగుచున్నవి

లిబియాయుద్ధమునుగురించి బ్రిటీషు పార్లమెంటు కామన్సుసభలో జూలై ౨వ తేదులలోజరిగిన చర్చయందు ౨వ తేదిన పూర్వముయుద్ధమంత్రిగా పనిచేసియుండిన హోర్ బెలిషా గారు ఉపన్యసించుచు జర్మనుల అలెగ్జాండ్రియారక్షణమార్గము నభేదించిరి నిజమేనాయనిఅడిగిరి-లిబియాలో ఇపుడుబ్రిటీషువారికి జర్మనులకంటె ఎక్కువ యుద్ధపరికరములున్నవని చర్చిల్ గారు చెప్పినమాటనునిజమనుటకు తగిన నిదర్శనమేదియు లేకుండెనని ఆక్షేపించిరి-ఈకామన్సుసభలోని చర్చను మరియొకచోటవిస్తరముగా తెలిపెదము-

శత్రువులుజరులు ఒకయుద్ధనౌక, ౩ డిస్ట్రాయరులు ఒకజలాంతర్గామి ప్రోత్సహించిపోయిన వీరాయుధాలుగానున్నరట-

మాల్టాపైప్రతిరోజూను జర్మనువిమానాలదాడులుజరుగుచునేయున్నవి-మాల్టాలో బ్రిటీషువారి సహాయమునకు అమెరికానుండి విమానాలు వచ్చినవి-

ఈజిప్టు ప్రభుత్వస్థితి

ఈలోగా ఈజిప్టులోని బ్రిటీషుప్రభుత్వపు రాయబారి ఈజిప్టుప్రభుత్వానికి బ్రిటీషు ప్రభుత్వోద్దేశ్యములనుగురించి మరికొన్ని అభయవచనములొసగుటకు, అధికారమీయబడినారట-అవచనములేవో తెలియుటలేదు-

మరికొన్ని మధ్య ప్రాచ్య విశేషాలు

జూలై౧వతేది ఉదయం పాలెస్టయినులో హైఫారేవుమీద శత్రువిమానాలు బాంబులను వేసినవట-కొద్దిగా నష్టములుకలిగినవట-

మాడువారాలక్రిందట కాకేసస్ సరిహద్దులో జర్మన్ ఫాసిస్టువద్దయ జర్మనువిమానమొకటిదిగినారు-వారలుతాము రష్యావారి సేనలకెదురుదిరుగుచుండిమని పారిపోతుపడి అట్లు దిగినారు-వారలనుతుర్కీవారు అరెస్టుచేసినారు-

జూలై౧వతేదిన పోర్చుగల్ సైప్రససముద్రంలో పోవుచుండిన కొన్ని బ్రిటీషుసేనలను శత్రువిమానాలుఎదిరించి దెబ్బలనువేసినవి-

పోయునపీపిలుగవతేదిన త్వరిత మెంటటీసారి గాశత్రువిమానాలు జిబ్రాల్టరుమీదికి వచ్చినవి. కానినష్టమేమియుకల్గించకముందే అవివిమానధ్వంసకములైన తుపాకులదెబ్బలచే తరిమివేయబడినవి-

రష్యా

రష్యాలోజర్మనులు రష్యనుసేనలనుమధ్యగా చీలికలచేయుటకై ఖార్కోవుకుఉత్తరమున కుర్స్కమీదను కాకేససును ముఖ్యరష్యానుండి చీలదీయుటకై రోస్టోఫ్ నుపట్టుకొను నుద్దేశ్యముతో ఖార్కోవుకు తూర్పున కుపాన్స్కమీదను, డోనెట్జుప్రాంతములోని రష్యనుసేనలను మాస్కోప్రాంతములోని రష్యనుసేనలనుండి చీలదీయుటకై కుర్స్కనుండిపోవును- జర్మనులు చేయుచున్నారు- ఈకుర్స్కవద్ద రష్యనులు జర్మనులశ్రేణులను భేదించినారు-

ఖార్కోవురంగంలో జర్మనుసేనలకుపాన్స్కను దాటి ఎక్కువదూరముపోలేదు. కుర్స్కలో జూలై౧వతేదిన గొప్పటాంకులయుద్ధముజరిగినది-సెబాస్టపోలునుండిరష్యనుసేనలు ఖెర్సొనెసద్వీపకల్పముకుపోయినట్లును జర్మనులు సెబాస్టపోలులో జూలై౧వతేదినప్రవేశించినట్లును హిట్లరుగారికార్యస్థానమునుండి జూలై౧వతేదిన ప్రకటింపబడినది- కాని జూలై ౨వ తేదినాటి మాస్కోనుండి వచ్చినవార్తలో జర్మనులుసెబాస్టపోలులో ఒకవైపునమాత్రమే ప్రవేశించినట్లును, ఇపుడు అక్కడవీధులలో పోరాటముజరుగుచున్నట్లును తెలుపబడినది-నల్లసముద్రంలోనిరేవుగేరష్యనునౌకలకు ముఖ్యస్థానముసెబాస్టపోలు-రష్యనునౌకలు జూను-౨౫వతేదినుండియే అరేవునువదలినోవోరోసిస్కను ముఖ్యస్థానముగచేర్పరచుకొనినట్లు జూలై౧వతేదినాటిలండనువార్తలోనున్నది-మాస్కోకు౧౦౦మైళ్లపడమట జాట్స్కసమీపములోమరల పోరాటమువిజృంభించినది తుదకుజర్మన్ లురష్యనులచేబలములుదెరినచోటికి తరిమివేయబడినారు-అన్నిరంగాలలోను జర్మనులకువిపరీత నష్టములనుకలిగించుచుంటిమని రష్యనులు ప్రకటించుచున్నారు-రష్యావారివిమానములుజర్మనీపైకిపోయి దాడిచేయుచున్నవి-

బ్రిటనుతో రష్యావారి ఆర్థికవుడంబడిక

రష్యావారికిసైనికసహాయము ఇతరసహాయము లభించుటకుఅవసరమగుధనమునుకూర్చి రష్యావారికి బ్రిటీషువారికి ఒకక్రొత్తఒడంబడికకుదిరినది ఈఒడంబడికమైపోయినవారంలో సంతకములు పెట్టబడినవి-దీనిప్రకారముబ్రిటను రష్యాకు కావలసినసైనికసామగ్రులను చేర్చుటకుగ్యారంటీ చేయుచున్నది-

ఆఫ్ఘనిస్థానపు తాటస్థ్యము

ఆఫ్ఘనిస్థానరాజ్యపు పార్లమెంటు సమావేశము ఈమధ్యజరిగినపుడు అరాజ్యప్రభుత్వముప్రకటించుచు ఆఫ్ఘనిస్థానములోనికి ఎవరుగానిరాకుండగ చో అది ఈయుద్ధములోతటస్థముగానుండగలదనిచెప్పిరి-

స్వీడనుకు రష్యాజవాబు

రష్యావారుస్వీడనునౌకను తామముంచివేయలేదనియు తమనౌకలు స్వీడనుసముద్రములోకి పోరాదనియునాజ్ఞగావించినారనియు స్వీడనుప్రభుత్వానికి సమాధానమిచ్చినారు-

జర్మనులకు ఈడెన్ హెచ్చరిక

బ్రిటీషువిదేశాంగమంత్రిఈడను గారు జూలై౧వతేదిన బ్రిటీషుపార్లమెంటు కామన్సుసభలో ఒకప్రశ్నకు సమాధానమిచ్చుచు జర్మనుప్రజలు నాజీ అధికారమునకులోబడియున్నంతకాలము ఆయధికారము చేయుచున్న దుండగములన్నిటికిని బాధ్యులగుదురని హెచ్చరిక అజర్మనుప్రజలు ... వారినెక్కువగాచేయుటకై అన్నివిధములయత్నము చేయబడుచున్నదనిరి-

బ్రిటను, జర్మనీలు

జర్మనీపై బ్రిటీషువిమానాలదాడులు ప్రతిరోజు రాత్రియందు గాజరుగుచున్నవి-బ్రిటనుపై జర్మను విమానాలదాడులను జరుగుచు చేయుచున్నవి-

ఒరిస్సా పూర్వప్రధాని అరెస్టు

ఒరిస్సాపూర్వప్రధానివిశ్వనాథదాసు గారు జూను ౩౦వ తేది మధ్యాహ్నము వారిఇంటివద్దఅక్కడిపోలీసుఇన్స్పెక్టరుగారిచే అరెస్టుచేయబడిబర్హంపూర్ రస్సెల్ కొండకు కొనిపోబడిరి దాసుగారుఅక్కడిఆసుపత్రిలో గాడిందియుండిన ఉపన్యాసం భారతరక్షణనిబంధనలక్రకారము అరెస్టుచేయబడినట్లు కారణముచె ఈఅరెస్టుజరిపించబడినది

టాస్కరుగారికి వీడ్కోలు

సర్.టి జె. టాస్కరుగారు హైదరాబాదునుండివెళ్లిపోయిరి- వారుపోవునాడులధికారులు నవాబులు రాజాలుచాలామంది స్టేషనుకువెళ్లివారికి నివాళులిచ్చి పూలహారాలువేసిగౌరవించిరి. వారుపోవునప్పుడు గుల్బర్గాలోవారికి అచ్చటి అధికారులు విందులుచేసి గౌరవించియుండిరి. వారిస్థానములో రవిన్యూమెంబరుగా ఇప్పుడు గ్రిగ్సన్ గారు పనిచేయుచున్నారు

ఆర్థికమాంద్యము- ప్రభుత్వ కర్తవ్యము.

(శ్రీ కొమరగిరి నారాయణరావుగారు.)

మనదేశంలో ప్రస్తుతము పంటలు సరిగాపండనందువల్లను, యుద్ధమువల్ల ఏర్పడ్డ ధరలమాంద్యమువల్లను దేశముయొక్క ఆర్థికపరిస్థితి మిక్కిలి సంక్షోభముగానున్నది పశువులకు మేత లేదు-ప్రజలకు తిండిలేక కష్టపడుచున్నారు

మరొకవైపు వ్యవసాయము అరంభమైనది-రైతులకు విత్తనపుధాన్యము దొరకడము లేదు-మేతలేనందువల్ల పశువులు బలహీనమైపోవుచున్నవి-ఈక్లిష్ట తరుణములో వర్తకులు విత్తనపు ధాన్యముల యొక్క ధరముఖ్యముగా పెంచినారు పశువులమేత కూడా గిరాకీగా దొరకుచున్నది ఇక తినుబండారముల పరిస్థితి చెప్పవలసినది గాకుండా ఉన్నది-జొన్నలు, బియ్యము మనరాష్ట్రములో ముఖ్యమైన ఆహారపదార్థములు కాని ఈ ధాన్యములు జనసామాన్యమునకు అందుబాటులో నుండునంత చౌకగా లేవు పప్పుధాన్యములు ఈమధ్య చాలాప్రియమైపోయినవి-

దిగుమతి సరుకులలో ముఖ్యమైనవి, కిరసనాయిలు పెట్రోలు, ఉప్పు, యినుము కాగితములు ఈ వస్తువులు రెండింతలనుండి నాలుగింతలవరకు పూర్వపుధరలకన్న పెరిగిపోయినవి-మిల్లుబట్టలు కూడా యుద్ధపూర్వపుధరలకన్న రెండింతలు పెరిగిపోయినవి-వెండిబంగారము మొదలగులోహముల ధరలు హెచ్చుగా పెరిగిపోయినవి-ఇంతేగాదు కరెన్సీవిధానము, మారకపు రేట్లునల్లగు విలువమిక్కిలి కృత్రిమ విధానమున హెచ్చింపబడి దేశసౌభాగ్యము విదేశముల పాలగుటకు తోడ్పడుచున్నది-అయితేయిట్లు ధాన్యముల ధరలు పెరగడంకాని దిగుమతుల ధర లవిపరీతంగా పరిణమించడంకాని ఎందువల్లనయ్యా అనిఅడిగితే తక్షణమే "యుద్ధంవల్ల" అను బదులు చెప్తారు-కాని యిదిఒక్కటే కారణంకాదు-యుద్ధంవలన ఏర్పడు పరిస్థితులు మందగించినమాట నిజమే-అంతమాత్రంవలన పంటలేని కారణం ధరలమాంద్యమునకు కారణం కాకపోజాలదు-యిలాంటి క్లిష్టపరిస్థితుల్లో ప్రభుత్వంవారు చేయవలసినసదుపాయములు చాలాయున్నవి-యుద్ధం మొదలై రెండుసంవత్సరములకుపైగా అయినను యింతవరకు మనరాష్ట్రములో గోధుమ, పెట్రోలుపైమాత్రమే కంట్రోలు విధించినారు- కానిక్కి నపదార్థములపై విధించబడలేదు-

దేశంయొక్క ఈయభాగ్యపుస్థితిలో ౧౩౫౨ ఫసలీలో నిజాంప్రభుత్వమువారు ఒకరాయింకా ఉంచబడినరకాలు మల్లినమాఫీచేశారు ౫౦,౫౧ ఫసలీ పునాపారల్పీపంటలు సరిగాపండకపోయినను పూర్తి రకాలువసూలుచేశారు- యుద్ధావిర్భావంచంవాలువిరివిగా వసూలుచేస్తున్నారు. ఒకవిధంగాలోమాత్రం ప్రభుత్వందూరదృష్టిలో ఈ సంవత్సరంపనిచేసిందని చెప్పవచ్చును- ఏమంటే? - నిజాంరాష్ట్రంలోని నాలుగుమాలకులకు తక్కావిఋణముక్రింద రెండులక్షలున్న నాలుగులక్షలరూపాయిలు విత్తనములఋణముక్రిందనున్న నాలుగులక్షలరూపాయిలు ఎరువులకై ఋణమునిచ్చుటకున్న మొత్తంపదిలక్షలు రైతులకు ఋణమొసంగుటకుగాను మంజూరుచేశారు. ఇంతేకాకుండా "నకలావుకీ" ఖారజ "ఆబ్‌ఖాత" మొదలగు బంజర్ భూములలో మేత తినుబండారములను సేద్యముచేసినచో రకాలు కూడా తగిలిస్తామన్నారు. శివాయజమాబందీలు అసలేవసూలుచేయుమన్నారు- మరియువర్తకులు కొంతలో అమ్మడంవల్ల రైతులు మానమునకు గురియగుచున్నారని తూనికతో సరుస్తవస్తువులను విక్రయించుటకై శాసించినారు. తేతు తెనగపంట ప్రత్తిప్రత్యేకంగా పండించవద్దుఅని చెప్పకపోయినప్పటికిన్ని ఆహారపదార్థములనుపండించినవారికి కొంతవరకు ప్రోత్సాహమొసంగినారు- పెట్టుబడి లేకయింతమాత్రంతో దరిద్రమైన జనసామాన్యం తగినంతలాభంపొందలేదు. ఈ సంవత్సరం మంజూరుచేసిన ౧౦, ౧౧లక్షలరూపాయిలు ౧౬ జిల్లాలుగల విశాలనిజాంరాష్ట్రంలోని బీదరైతుల అవసర ఋణములనొసంగుటకైనను ఏమాత్రం సరిపోదు. ప్రస్తుతంయుద్ధంవల్ల తోడ్పడ్డ విపరీత ఆర్థికమాంద్యాన్ని గమనించుచూ యీక్రింది సదుపాయములను ప్రజలకు కలించుటకై తగినరీతి నశాసించుట బాగుండును-

(౧) ఈసంవత్సరం రైతులకువ్యవసాయమునొసంగుటకై "తక్కావి" క్రింద మంజూరు చేయబడినపదిలక్షల రూపాయిలు మిక్కిలి తక్కువగానుండుటయేగాక ఆర్థికదుస్థితియందున్న బీదరైతులందరికిని అందుబాటులోనుండుటకు చాలదు-కావున జిల్లాకొకలక్ష రూపాయిలైనను "తక్కావి" మంజూరుచేసి, అరకమును ఆయాజిల్లాలకుచెందిన తాలూకాల వ్యవసాయిక ప్రాముఖ్యతననుసరించి విభజించవలెను- మరి యీదరఖాస్తుపెట్టుకున్నవారంతో బాలలో రైతు ఋణముదొరకునట్లు శాసించవలయును.

(బి)ఇట్లొసంగబడు అన్నివిధములగు ఋణములనుతిరిగిరైతులనుండి సగముమాత్రమే వసూలుచేయవలెను-ఈఋణములను కనీసం మూడుసంవత్సరములలో ఆరువాయిలుగావసూలుచేయవలెను పొత్తిగాచెల్లింపలేని రైతుఋణమును మాఫీచేయవలెను-

(౨)తేతుతెనగ ప్రత్తి తేతుతెనగ ఎక్కువగా తెలంగాణాలోను ప్రత్తి మరాట్వాడాలోను పండింపబడుచున్నది-కాబట్టి తెలంగాణాలోతేతుతెనగపంటను మరాట్వాడాలో ప్రత్తిని రైతు పూర్వముపండించుదానిలో ఎక్కువలో ఎక్కువ నాల్గవవంతుభూమిలో మాత్రమే పండించునట్లు శాసించవలెను-ఇట్లుఆజ్ఞలు జరిపిన రైతలందరికి నిరకాలుతగ్గించుట మొదలగుసదుపాయములను కల్పించవలయును

బి-నవులావుకీ, ఖారజఖాతా మొదలగు బంజరుభూములు ఎక్కడఎంతయున్నవి రైతులకుసరిగా తెలియదు- పటేలుపట్వారీలు రైతులను మోసముచేయుటకు యిందులో కొంతవీలున్నది. కాబట్టి ప్రతిగ్రామంలోఉన్న యిట్టిభూముల వివరములను నెంబర్లతో సహా గ్రామాధికారులనుండి తెప్పించుకొని ఆయాగ్రామములలోనున్న రైతులందరికిని తెలియజేయవలెను-ఈభూములు బీదవారికిమాత్రమే యివ్వబడవలెను-కిస్తులోమూడు సంవత్సరములవరకు సగముమాఫీయివ్వవలెను-శివాయజమాబందీ అసలేవసూలు చేయకూడదు

౩-గోధుమలు,బియ్యము,జొన్నలు, పప్పుధాన్యములు, బెల్లం,పంచదార మొదలగు దేశములో ఉత్పత్తి చేయబడుఆహారపదార్థము లన్నిటిపైనను యుద్ధాంతమువరకు కంట్రోలువిధించిజనసామాన్యమునకుఅందుబాటులో నుండునట్లు చేయవలెను-

బి-అవసరమనుకొన్నపుడు యీ కంట్రోలువందు పరిస్థితులననుసరించి కొంచం హెచ్చుతగ్గులు చేయబడవచ్చును-

సి-ఇనుము కిరసనాయి, కాగితములు, ఉప్పుపై విదేశపుసరకులపోటీకి పడిపోకుండునట్లు కంట్రోలు నేర్పరచవలయును-

డి-ఈకంట్రోలు అమ్మకముపైనే గాక ధాన్యములకొనగోలుపైనను కనీసపుపరిమితిని విధించవలయును-

(౪) యుద్ధకారణమువల్లనుబట్టకూడ ప్రియమైపోయినది-ఆర్థికమాంద్యమువల్ల ప్రజలు పనిలేక దరిద్రమనుభవించుచున్నారు- కాబట్టి ఎవరికి కావలసినంత ప్రత్తి వారుతమభూములలో పండించుటకు వీలుండవలయును.

(బి) రాట్నపరిశ్రమనుఉద్ధరించి ప్రభుత్వమువారు ప్రతిగ్రామమునందును నూలు వడకించుటకును బట్టలు నేయించుటకును తగినసదుపాయములను కల్పించవలయును. అనగాయింతవరకు దేశములోనున్న "చరఖాసంఘము" లకు కొంతవిరాళమొసగి పరిశ్రమను వ్యాప్తిపరచుటకై ప్రోత్సహించవలయును- లేనిప్రాంతములందు క్రొత్తగాయీపరిశ్రమనుస్థాపించవలయును. యీపరిశ్రమవల్లకల్గునష్టమును ప్రభుత్వమే భరించవలయును

(సి) ఇట్లురాట్నములపై తీయబడిననూలు, ఈనూలుతో తయారుచేయబడిన బట్టలపై రైల్వే సుంకము సగమువరకుతగ్గించవలయును

(౫) యుద్ధాంతమువరకు ప్రభుత్వ్వసాయశాఖవారిప్రకటనప్రకారము ఆహారపదార్థములను పండించు ప్రతిభూమి కిస్తులో సగము మాఫీయిచ్చుచుండవలయును

(౬) శివాయజమాబందీలపై ఏమాత్రం కిస్తు వసూలు చేయకూడదు

పై [illegible] సభచే అంగీకరింపబడిన కాలు దార్ల శాసనమును వెంటనే ప్రభుత్వంవారు మంజూరుచేసి ప్రకటించవలయును-

లాహెూర్ రైల్వే స్టేషన్‌లో దోపిడియత్నం

లాహెూరులో రైల్వేస్టేషనులో జూను ౨౩వ తారీకురాత్రి ౨గంటలకు విద్యావంతులైన ఇద్దరు యువకులు మొదటితరగతి టిక్కెట్లు అమ్మే బుకింగుఆఫీసులో దోపిడి ప్రయత్నించినారు- కాని, వారియత్నాలు విఫలమైనందున వారు రైల్వే ఉద్యోగులకుదొరకినారు- రైల్వేఉద్యోగులువీరిని రైల్వేపోలీసులకుఅప్పగించినారు

ఈరాత్రి ౨గంటలవేళ ఒకటవతరగతి బుకింగుఆఫీసులో గుమాస్తాలటిక్కెట్లుఅమ్మగా వచ్చినసొమ్మును లెక్కపెట్టుచుండెను-అప్పుడుఅతనిదగ్గర దాదాపు రు.౨౫ వేలువుండును. ఆసమయంలో ఒకయువకుడురివాల్వరు త్రిప్పుకొని బుకింగుఆఫీసులోప్రవేశించెను-తరువాత రివాల్వరునుగుమాస్తాపైనుంచిపెట్టి సొమ్మునుస్వాధీనపరచవలెనని ఆయువకుడు బెదరించెను-

ఆసమయంలో గుమాస్తాఎంతో ధైర్యంగా ఆయువకునితోకలియబడి అతనిచేతులోనుంచి రివాల్వరును లాగివేసెను-అప్పుడాయువకుడు పారిపోవప్రయత్నించెను-గాని, రైల్వేఉద్యోగులకు దొరికెను-

ఈయువకునితోడుగావచ్చి బుకింగు ఆఫీసుబయటనిలబడియున్న మరొకయువకుడుకూడా పట్టుపడినాడు- వీరినిగురించి రైల్వేపోలీసులు విచారణలు జరుపుచున్నారు-

ఆంధ్రజనసంఘము

ఖమ్మంమెట్టు ౨౩-౬-౪౨

ఖమ్మంతాలూకా ఆంధ్రజన సంఘం ది-౨౩-౬-౪౨ తారీకున ఖమ్మంతాలూకా ఆంధ్రజనసంఘ కార్యనిర్వాహకవర్గ సమావేశమునయ్యీక్రింది తీర్మానములు అంగీకరింపబడినవి-

౧-హైద్రాబాదు డిఫెన్సురూల్సుక్రింద సుమారుసంవత్సరము పైగా నిర్బంధమందుంచబడిన శ్రీయుత డి-హెచ్-దేశాయిగారు వరంగల్ నందువ్యాధిగ్రస్తులై ఆకాల మృత్యువాతబడినందుకు యీసంఘమువారు తమ విషాదమును వెల్లడించుచు వారికుటుంబమునకు తమ సానుభూతిని తెల్పుచున్నారు-

౨-డా- యిమ్మడిరంగి రాఘవేంద్రరావుగారిఅకాలమరణమునకు యీసభవారు తమ సానుభూతిని తెల్పుచున్నారు-

౩-ఖమ్మంపట్టణంలో లోకల్ ఫండుపన్నులు ఇదివరకటిపరిమితినుండి హెచ్చుచేయబడినవి- పన్నులుహెచ్చించినపుడు యింటియొక్క విలువగాని ఇంటిమీదవచ్చు ఆదాయమునుగాని అనుసరించివర్ధింపవలసియుండెను-అట్లుజరుగలేదు.

ఈసంవత్సరముకిస్తు జరుగునని తెలియుచున్నది-ఇప్పుడైననూపన్నులు తగ్గించుట ఉచితమని లోకల్ ఫండువారికి తెలుపుచున్నారు-

౪-ఖమ్మంపట్టణంలో మునిసిపాలిటిపన్నులు ఎక్కువగావసూలుచేయబడుచున్నప్పటికి గ్రామ పారిశుద్ధ్యముసరిగా జరుగుటలేదు-ఉన్న కాలువలైననూపూర్తిగాకట్టి పెద్దకాలువలకుకలుపలేదు. దీనివలనఎక్కడివి అక్కడనిలిచి దుర్గంధము బయలుదేరుచున్నది- అందువలనయీకాలువలను యెంతశీఘ్రముగా బాగుచేయించిన అంతమంచిదని కోరుచున్నారు.

౫-ప్రభుత్వమువారు తఖావిగాకొంతసొమ్ము మంజూరీచేసి అదివిత్తనాలరూపకముగా రైతులకు యిచ్చుటకు అజ్ఞాపించియుండిరి-కానిస్థానికాధికారులచే అవియింతవరకును ప్రజలకుయివ్వబడలేదు-సకాలమునకు విత్తనములు యివ్వనియెడల ప్రజలకుయీతఖావినిరుపయోగము- అందువలన యిప్పటికైననూత్వరలో విత్తనములుప్రజలకు అందజేయవలయునని యీసభవారుకోరుచున్నారు

ఇట్లు
చి-లక్ష్మీనరసయ్య,
తాలూకాసంఘకార్యదర్శి.

జోగీపేట

[స్వ-వి]

జోగిపేటలో ప్రభుత్వపాఠశాలనీడవతరగతి విద్యార్థులకు మొన్న ప్రమోషన్ సనదులుయిచ్చినారని తెలిసినది స్థానికఆర్యసమాజము వారు-విద్యాశాఖాధిగారులకు కృతజ్ఞతతో వందనములు తెలుపుచున్నారు-

నిబజ్వేస్తబ-ఆముంగళవారముపగలు ౧-౩౦కు ఒకఒకపద్మశాలిబాలికలు పెండ్లికివెళ్లిపోయిన్నారాత్రి ఆయింటికి రానందున యింటివారు వెదకినను కనబడలేదు-బుధవారంప్రొద్దున స్థానిక అమాచకచ్చేరీయొకట చిన్న కాలువనుంచి యిద్దరిబాలికల శవములు తీయబడెను-స్థానికపోలీసువారు పంచునామాచేసిరి,

ఆయుర్వేదవైద్యపురోభివృద్ధిసంఘము మానుకోట

మనయుశాస్త్రమునందలి అమోఘమైన గుణములను తెలుసుకోజాలక యితరవైద్యవిధానము అవెంట అభిరుచిగలిగి ఆయుర్వేదము యొక్క గుణములనుఉపయోగించుటలేదు,కాబట్టిమనమందరముఒకచోట సమావేశమై వైద్యవిధానము పై జనబాహుళ్యమునకు అభిరుచిపుట్టించి యీశాస్త్రముపురోభివృద్ధికై తేదీలందులకు ౨౧-౭-౪౨బుధవారం సమావేశము మానుకోటగ్రామములోను యేర్పాటుచేయబడినందున వైద్యసోదరులు సమావేశములో పాల్గొని పైఉద్దేశములను నెరవేర్చెదరుగాక-

ఇట్లు
ఆయుర్వేదవైద్యాభిలాషి
డాక్టరు వుల్లూరయ్య

పెద్దెముల్

[స్వ-వి] తా గుల్బర్గా ౨-౫-౪౨

ఈగ్రామంమరియు యితరగ్రామాలలోపశువులకు మేతలేక చాలాబలహీనంగావుండెను-మొన్నటి వర్షములవలన చలికిపశువులకి చలి కొట్టుచున్నవి-యొటువంటి వివరములు తెలియక గ్రామంలోపలపడియున్నవి-చీకటిరాత్రివర్షముల గ్రామములో గాలిద్వారా వ్యాపించుచున్నవి-

ఈప్రాంతములో కాలపరిస్థితులవలనబట్టి భోజనపదార్థములను, పశువులకుమేతనునించిపంటలు చేసెట్టుందుకు ప్రభుత్వంవారు బోధించినను, రైతులు పత్తి-జొన్నలెనిగ పండించకమానకున్నారు.

ఈగ్రామములోని దక్కన్ గ్రంథాలయంలో 13 పత్రికలు ఉచితంగా అందుచున్నవి కరియు తెలుగుగ్రంథము 210, ఉరుదు గ్రంథములు [150] మొత్తం [360] గ్రంథములు 113 0-0 రూపాయిల విలువవిసమకూర్చబడినవి,

రాంగోపాల్ రావు గారి ఇల్లుసోదా అభియోగము

(ఒ. వి.)

కరీంనగరంలో హైదరాబాదురక్షణ నియమావళిక్రింద జరుగుచున్న అభియోగము విచారణలో ౧-౬-౫-౫౧ఫ,నాడు రామచంద్రరావనే పంచనామ్యాయము మున్సుఫుకోర్టులో తీసుకోబడినది- దానిలోనిముఖ్యభాగముక్రిందనుదహరింపబడినవి:—

లైబ్రరీసోదాచేసినారు మరియు రెండవఇంటి చావడిలోగూడచేసిరి- లైబ్రరీ రాంగోపాల్ రావుగారిది రెండవఇల్లువెల్పులరత్నమ్మది- ఆ ఇంటిలోవెల్పులరత్నమ్మ అమెకుమాత్రముంటాయి సుమారు స్త్రీపేరునర్సింహారావు, గోపాలరావుపటువారిగుమాస్తా. నన్ను అమీనాలకొండకు తీసుకొనిపోయినారు. లైబ్రరీతాళం వేయబడియుండెను- అసోదాలోరెండుపత్రికలు వెళ్లినవి- తర్వాత రత్నమ్మచావడిలోవచ్చితిమి- అచ్చటగోడమీదవారు తాళముండెను- దానిసోదాచేయబడెను, తాళము చివిఇంటి గోనుండిరామగోపాల్ రావు తెప్పించెను- అందులోనుండిరెండుపత్రములు ఒకటిపయముగఅవివెళ్లినవి- పేరుజ్ఞాపకములేదు, క్రిందరాధినారాయణరెడ్డి పేరు వ్రాయబడినది- వాటినిస్వాధీనములో తీసుకొనిరి- ఇంతలో రాత్రి అయినది- దీపములుతెప్పించ రామగోపాల్ రావుతో చెప్పిరి- అతనువాటికైపోయెను- నేనువెంకటనర్సిమ్హ్యతాగ వెళ్లితిమి- గులాంధస్తగీర్ వద్దనుండి చదువుచుండెను ఇంతలో కానిస్టేబులు మమ్ము పిలువవచ్చెను- మేమువెళ్లితిమి. అమీనాగారు ఇదుగో ఈరెండుకాగితములు ఫోటోవెనుకనుండి వెళ్లినవి ఇవేమిటివి? ఆంధ్రకేసరిపత్రిక దానిపైఒకశేబులుఅంటియుండెను- దానిని జింపిమాడగా దానిలోమరొకపత్రిక వెళ్లెను- దానిపై బి- ఎల్లారెడ్డివ్రాసియుండెను, పైపేరు నాకుజ్ఞాపకంలేదు- అదిప్రభువుగారిపటము క్రిందనుండివెళ్లినది- అని బందోకరించున్నాడు- దీనితర్వాతదిపాలుపట్టుకొని బంగ్లాపైకిపోయితిమి- అచ్చటగోడ అల్మారు ఉండెను దానిలోపుస్తకములు మొదలైనవిలేవు- దానినిచూచిపూర్తి ఇల్లునూచితిమి. రామగోపాల్ రావుఅదేఇంటిలోనుంటాడు- దీనిలోలైబ్రరీగలదు” సాక్షీవ్యతిరేకించివాడని కోరగా అడ్వప్రశ్నలకనుజ్ఞనిచ్చిరి- నేనుఎప్పుడునూడ లైబ్రరీమెంబరునుగాను రామగోపాల్ రావుతో పరిచయము అయినతర్వాతే కొంతమందికలదు- ఎందుకనగామాదిఒకకేతాలూక నేను నాఅత్తవారింటికిఆయనకరీనందేవెళ్లుతాను- అప్పుడప్పుడురత్నమ్మఇంటిలోఅగుతాను- నాకువలములు సందర్భములో తాత్కాలికస్వస్తిచెప్పినారు- మళ్లీ ఉద్యోగమిచ్చినారు- పన్నుఅలస్యంగా ప్రోగుచేయుటచే స్వస్తిచెప్పియుండిరి-

లైబ్రరీతాళంచెవులు వరహరితెచ్చెను- రత్నమ్మమొగసాలలోగతసంవత్సరం తహాసిల్ దారుగారుఅక్కయుండిరి నేనుచూచితిని-

మొగసాలకు స్త్రీలుండేదేశ టికీసంబంధం లేదు- పనులగురించిప్రజలు తరచువచ్చిపోవుచుండిరి- రత్నమ్మఇంటికిపోవునప్పుడు ప్రొద్దుగ్రుంకుచుండెను. కోర్టుప్రశ్నపై రామగోపాల్ రావు ఇట్లనెను- “నేనుఉండగా ఈపత్రిక వాడియుంటతీయలేదు నేనుదీపాలకిపోయినప్పుడుతీసినారనెను- అమీనాగారుబందోకరింగాయమే మునీమొత్రుహ్మా! అని మొదలగుఇతరప్రశ్నలువేసెను:—

తర్వాత ౧౫ అమర్దాదునాడు న్యాయవాదులచర్చలతర్వాత నేనుమునిందితునిపైస్థిరపడినట్లు న్యాయాధీశులవారువివరించిరి. దీనికి ముఖ్యసాక్ష్యము రామగోపాలరావు లైబ్రరీ అధ్యక్షుడుగా తనపేరఆంధ్రకేసరియనే పత్రికవచ్చునదియు దానిపైవిలాసంతోనునదేకలదనియు అట్లువచ్చుటగూడ అయినఒప్పుకొనినాడు. కావున ఈకరపత్రం నెం|| 33 క్రిందినియమం (౭ను ఒట్టినిషేధింపబడినది దానిప్రకటన ౯౮ సూత్రం దేశరక్షణనియమావళి ప్రకారం ఆక్షేపణీయంకావున పైనిక్షణవ్యతిరేకపరచినారు- కావునతనిపై నేరము స్థిరపడిందనివివరించిరి-

సదాశివపేటలో మద్యపాననిషేధ ప్రచారము

నేతకందిలో ప్రచారము చేసినతరువాత ౨౭-౬-౪౨ శనివారముసాయంత్రం సదాశివపేటకువచ్చితిని- ఇక్కడి శ్రీరామయ్య కొత్తగారు ప్రసిద్ధవ్యాపారి అతనిపుత్రుడు శ్రీనారాయణరావుఆర్యసమాజీయుడు బాలికస్థానికాయొక్క భోజనవ్యవస్థ యించిగాచేయబడినది- రెండవదినమ్ముగాసునుస్థ కల్లుసారాయిలుంది కలుగు నష్టములను తెల్పితిని.

సాయంత్రముచెరువుకు శోభాయగవిన్నిసైపు శేలోలిదిజనుల సమీపూరుట అరంభమాయెను- జనవనమొక్క-సంఖ్య ఇంచుమించు ౯౦౦ఉండెను-కల్లుసారాయినుండి యేమేమినష్టము కలుగునోవిపులముగా తెల్పబడెను- మద్యపాననిషేధసంఘము పైపునుండి అచ్చువేయబడిన కరపత్రము లుపంచబడెను-

ఇట్లు
జాకరెడ్డిమునుగాల

ఆంధ్రమహాసభలోని చీలికలు

ఈమధ్య ధర్మవరంమహాసభలో సంస్కరణ అతీర్మానముపై అభిప్రాయభేదముకలిగి స్థాయిసంఘసభ్యులలోఇదరురాజీనామాలిచ్చియుండిరి దీనివలన మహాసభాధ్యక్షులవారు యింతవరకు కార్యకారిణీసంఘసభ్యుల నియామకము చేయజాలకపోయెను- మహబూబునగరంలో జరిగిన ముఖ్యులసభలో ఒకప్రత్యేకమహాసభ జరుపుటలో చనబడకూడ జరిగినట్లు వినుచున్నాము,

మహాసభ మాటలతోజరుగదు-ముఖ్యకార్యములు-ముఖ్యకార్యకర్తలనినప్రజాసామాన్యులకుపిడించవలెను-ప్రజాసామాన్యుల పిడించితెచ్చి ప్రత్యేకమహాసభ జరుపవలసినంత ముఖ్యసమస్యలేవ్వియేగా వాటోటి సామాన్యమానవునిబుద్ధికగప్పగోచరము గాయున్నది-

తొమ్మిదిమహాసభలు జరిగినవి గానియింతవరకు యిది సాంఘికసంస్థయో, మతసంస్థయో, సాహిత్యసమ్మేళనమో, రాజకీయసంస్థయో తెలుసుకొనలేకపోతిని-

సాంఘికసంస్థయందు మొగటిరెండుమహాసభలలోను వితంతువ్యాహామునకు సంబంధించినతీర్మానములుగాని,బాల్య,రజస్వలానంతరవివాహములకుసంబంధించిన తీర్మానములుగాని లేనేలేవు-అంతియేగాక బాల్యవివాహనిషేధశాసనచర్చ ప్రభుత్వశాసనసభలో జరుగుచుండిన అనుకూలముగాగాని ప్రతికూలముగాగాని పల్లెత్తుమాట అనినపాపమునబోలేదు- గానసాంఘికసంస్థకాజాలము-

మతసంస్థయా యనిన, మతిపాటిసంస్థగానహిందూమహాసభలో చేరకూడదని నిషేధాజ్ఞ జారీచేసి జాతిమతవిచక్షణలేనిసార్వజనికసంస్థగా కనుపించుకొనిన ఆంధ్రమహాసభమతిసంస్థయిజాలము-

సాహిత్యసమ్మేళనమునూ- ఏభాషనూ ట్లాడితేఏమావని మాతృభాషకేసంగి నామాలుపెట్టి శుద్ధాంధ్రపదవ్యాసములు కవనకాళమిచ్చిన సంస్థ సాహిత్యసమ్మేళనకాజాలదు. ఈపద్ధతి నిజామాబాదుమహాసభలో ప్రారంభమైనదినాభివృద్ధినొందుచున్నది-

ఇకఇది రాజకీయసంస్థమాయని యోచించవలెను- ప్రతిమహాసభలో అనుమతి ప్రసాదింపు సందర్భమున రాజకీయములచర్చించకూడదు”ని నియమము ప్రభుత్వమువారిచే చేర్పబడుచున్నను రాజకీయసంస్థయే యని గట్టిగాచెప్పలేను- రాజకీయసంస్థ కాదేమోయనుకొందమనిన రాజ్యాంగ సంస్కరణములగూర్చి, జాతీయఅంతర్జాతీయపరిస్థితులగూర్చి ఫాసిస్టుసురాష్ట్రమునముగూర్చి తీర్మానములుకొన్ని యుచున్నవి-రాజకీయసంస్థ అవునోకాదో స్పష్టపరచుబాధ్యత ఆంధ్రమహాసభ నాయకులపై నదలుటసుంచిది,

రాజకీయసంస్థ అవునాకాదాయను సందేహములో నేయున్న మనమహాసభవారి కార్యక్రమమేమియని అడుగుఅవకాశమేదీ?ఇట్టిస్థితిలో అంతర్జాతీయపరిస్థితులు దుర్భాక్రమణశస్త్రములని ఏవేవో ప్రజాసామాన్యమునకు అర్థముగానిమాటలుచెప్పి రష్యా,చైనాలసమస్యలను చర్చించి అదే ధోరణిలో మనహైదరాబాదు రాజ్యాంగములో మార్పులనుకోరుచున్నారు- ఇదిరాటిచెట్టుపై దూడమేతగడ్డిని వెదకినట్లున్నది-

ఈఆందోళన లేవదీసిన యువకవర్గమువారికి స్థానములిత్తుమని గుండుసుత్తా వ్యాపారమును మహాసభాధ్యక్షులవారు రావురెడ్డి ఒడంబడికయను పేర గావించి రనుటనుకింతహాస్యాస్పదముగా యున్నది- శుద్ధసనాతనవర్గమునకుచెందిన మహాసభాధ్యక్షులవారు దేవుడున్నాడా అంటేఏమో అను క్షేమేడునగ్గముతో నెట్లు దీక్షితులైరో ఆశ్చర్యము గాయున్నది.

మనకు వాక్స్వాతంత్ర్యములేదు- సభాస్వాతంత్ర్యమానున్న మాతృభాషకుచోటుస్థానములేకుండపోవుచున్నది- మనలోమనకు (హిందూమహమ్మదీయు) సఖ్యతకన్నగిలి మతకలహముల చేరయిండ్లు దగులబెట్టుకొనుచు- శిలపగలకొట్టుకొనుట ఎక్కువగుచున్నవి-మనలో విద్యాధికులపుక్యచెప్పుకొనుటకునూడ సిగ్గుపడుచుస్థితిలోయున్నది- ప్రాథమికస్వత్వములనబడు ఈ మాత్రముకూడలేని మనకీఅంతర్జాతీయగోలలెందుకు?

గానమునసమస్యలగూర్చి శ్రద్ధతోపనిచేయువారినికార్యకారిణీసభలో సభ్యులుగానియమించి మహాసభకార్యక్రమము జయప్రదముగా నడుపబూనుదురు గాకయని మహాసభాధ్యక్షులవారికి మనవి చేయుచున్నాను-

(హితవాది)

A. A.

ఇండియాలో బ్రిటిషు అమెరికను సేనలుంచుటకు షరతు

గాంధిమహాత్ముని వివరణ

భారతదేశమునుండి బ్రిటిషువారు వైదొలగవలెనని కోరుచున్న గాంధిమహాత్ముడు తనఅభిప్రాయమునువివరించిచెప్పవలెనని అడిగిన ఒకరికి సమాధానముగా “హరిజన్” లో మహాత్ముడు యీవిధముగా వ్రాసినారు-

“పరాయిమనుతప్పక కలిగించు చర్యయుఅవలంబించవలెననియు మిత్రమండలివారిని కోరుటకొచ్చా నికిఒడిగట్టజాలను- లోపరహితమైన అహింసావిధానము జపానువారివిరూధముగాపనిచేయగలదని నేనుహామీయివ్వలేను- మిత్రమండలివారి సైన్యాలనుఇక్కడ ఉండనిచ్చి చట్టసక్రమముగా పోయినచో జపానుభారతదేశమును ఆక్రమించుకొనును-చైనాతప్పకుండపడిపోవుటసంభవించవచ్చును-భారతదేశముద్వారకమునకు సంభవించకలేవనుటద్రోహ్యము నాకుఏకోశానగాని లేదు- కనుక, నాప్రతిపాదన అంగీకరించినప్పటికిని జపానీయులుప్రవేశించకుండ చేయుటకు ఇండియాలోవిధిగా నుండవలసిన అవసరమున్నదని మిత్రమండలిభావించినచో వైనికంగా చేయవచ్చునని నాఅభిప్రాయము-కాని ఇందుకుకొన్ని షరతులను మిత్రమండలి అంగీకరించవలెను- బ్రిటిషుసైన్యములు నిష్క్రమించినతర్వాత జాతీయప్రభుత్వము ఏర్పాటుచేయబడవచ్చును గనుక ఆజాతీయప్రభుత్వము ఎటువంటిఒడంబడికలను చేయవచ్చునో, వారికిమిత్రమండలివారు అంగీకరించవలెను,

“భారతదేశములో మిత్రమండలిసైన్యాలు పుండవలెననుటకు ప్రజలహృదయములలోకలిగే అందోళనవునుగురించినదిక్కనెప్పడు-మిత్రమండలిసైన్యాలతోలగిపోవునప్పుడు టుపజరిగినవెనవారి మిత్రమండలిసైన్యాలు సైనికచర్యలకు పరమును ప్రజలేకొందువిద్యార్థులుతామదిబప్పుకొనలేరు-కాని అవసరము తప్పకచేసినచోతప్పనిసరియగుట నికి ప్రజలు సమాధానపడగలరని ఆనుకొనవచ్చును-

మొదటవ్యాఖ్యటనలో కొంతలోపించిన నేనుఆనేకులతో ప్రసంగించుటలో ఒకరుతలంపమును బాకుకనపరచగానే, దానినిసవరించుకొంటిని-అహింసావిధానమువిషయములోవిపై నరుపతి మనముక్కువర్గ్గాన్ని నిర్వహించుటకిష్టములేదు కానిముందుగమనించవలెను-దీనిప్రజలుదౌర్భల్యముగా భావించినచో నాయీ దౌర్బల్యమును ప్రజలు ఓర్పుకొనిరదే-

“నాసలహాలను బ్రిటిషువారంగీకరించిన యెడల ఆ ఇండియాలోను, ఆసియాలోనుకూడ యుద్ధము ముగియుట కు కాలము లేదని లేఖ రుముగా సేవింపగా ఇతనంతైనవత్తే- నేనురూపించిన కరీంరిశ్శక్తికొత యిదే,

న్యాయముగను, ప్రజాప్రభుత్వవిధానముగ్ను నాకొస్వాతంత్ర్యమును, వ్యక్తిస్వాతంత్ర్యమునునిలు పెట్టుటకు మిత్రమండలివారు భావములు ప్రకటనలను వినుచేయుచున్నారు- విటియుధ్ధము చుతపనీక్షించుటకు భారతీయులకు అధికారమున్నది- బ్రిటిషుఇండియాలో గాని, ఇండియారాష్ట్రసంస్థానములలో గాని ఇప్పుడు ప్రజాప్రభుత్వపద్ధతిఆమలులో వున్నదా? అమెరికాసంయుక్తరాష్ట్రాలలో ప్రజాప్రభుత్వవిధానమిప్పుడు అమలులో వున్నదా? అనీగ్రో ఇండియులోను ఆఫ్రికాఖండములో వున్న కనుదేశాలను శత్రువులపరచుకొనకుండా చేయుటకే బ్రిటిషువారు యుద్ధముచేయుచున్నయెడల న్యాయముగా వారీయుద్ధములో జయముపొందుట కర్తవ్యముకాదు”

వెంటనే కావలయును

హోటేకల్దారుమూరకమునందును, లెక్కలు వ్రాయుటయందును అనుభవముగల ఒక షరాఫుకావలెను నారుడుస్తూ తెలిసి తమకు తెలిసినభాషలో లెక్కలు వ్రాయవచ్చును.

జి లలితాప్రసాద్
జ్యాయలర్సు ఒండ్ బ్యాంకరు
ఆబిదురోడ్డు, హైదరాబాదు-దక్కన్

గోలకొండపత్రిక

చిత్రభాను సం౹౹ర నిజ జ్యేష్ఠ బ౹౹ ౭ సోమవారము

ధరలు

ధరలువిపరీతంగా పెరిగిపోతున్నవి- వీటికికారణాలుకూడా కావలసినన్నికలవు. గతసంవత్సరం దేశమందంతటను క్షామపరిస్థితి యేర్పడెను. సంస్థానప్రాంతాలముచ్చట యేమోకాని తెలంగాణాలో రైతులుతిన్నట్టిదెబ్బ యింకను ఇతరులుతినలేదనిమాకువచ్చినవార్తలనుబట్టి విశదమగుచున్నది. ప్రభుత్వమువారు పాపము వారికెక్కొలది సహాయముచేసినారు. వారిని ఈవిషయములో ఏమన్నా తప్పుపట్టుట ఎవరికిన్నీ న్యాయముకాదు. వారుకలిగించిన సౌకర్యాలుచాలాఉన్నవి. అట్లుండినను రైతునష్టముచాలావరకుతగ్గదాయెను. వ్యవసాయానికిముఖ్యాధారము పశువులు. పశువులకు ముఖ్యాధారము మేత. మేతకరువు తెలంగాణాలోఏర్పడి వేలపశువులు చనిపోయెను. వేలకొలదిపశువులు కొనఊపిరితో ఉన్నవి. వేలపశువులను రక్షించుకొనలేక రైతులు నామకార్థముధరల కమ్ముకొనిరి. ఇప్పుడు చాలామంది సేద్యానికి పశువులులేక అల్లాడుచున్నారు కొందరికుంటే వారివద్దపైకములేదు. ఇంకను మేతకరువుతీరలేదు. ఈరెండుకార్తులలో వర్షాలుపడినందువలన అచ్చటచ్చటపచ్చికకాస్త అంకురించినది. దీనినుండి తెలంగాణారైతు లిక నాగుణపాఠమునేర్చుకొనగలరు. వారుమేతపైరులనేఎక్కువగావేసి వాములనుభద్రముగావేసి నిలువయుంచుకొనగలరు. రెండు సంవత్సరములవరకైనను పనికివచ్చునట్లుగా మేతలనునిలువయుంచుకొనవలెను. మహారాష్ట్రప్రాంతాలలో కొందరు సంపన్నులగురైతులు రెండేండ్లేమిటి ౪-౫ సంవత్సరాలకుకూడా సరిపోవుమేతలను నిలువయుంచుకొందురు. వారివాములు రెండువిధాలైయుండును. ఒకటిచొప్పవామి ఇంకొకటి పొట్టువామి. తెలంగాణాలో పొట్టువామిఅంటే ఏమోచాలామందిఎరుగరు. కొర్రగడ్డి, సెనగపొట్టు, జొన్నకంకిగడ్డి, వేరుసెనగఆకు, పుల్లలు, పెసరఆకు,పుల్ల,పొట్టు, గోధుమగడ్డి ఇట్టివంతాచేర్చి పొట్టువామిగా ఏర్పాటుచేసుకొందురు. మనతెలంగాణా పశువులు చాలాచిన్నవి. బలహీనమైనవి. పనికిరానివి. అట్టివాటికికూడాసరియగు మేత దొరకదు. మోటలవల్ల ఆపశువులు చాలాతొందరగా చచ్చిపోవును ఇవన్నీ కనునింది పశుసంపదను వృద్ధిచేసుకొని మేతలనునిలువయుంచుకొని నష్టపడకుండా ఆత్మరక్షణము చేసుకొనగలరు.

సేద్యపు పశువులతోపాటు పాడిపశువులునునష్టమైనవి. పాడితక్కువైపోయింది. రైతులకు పాడివలనకూడమంచి లాభమున్నది, కానిదాన్ని వారు గుర్తించక నష్టపడుచున్నారు బర్రెలకుమారుగామంచిఆవులను పెంచినచో వారికిసేద్యముపశువులులభించును. వారికి పాడిలభించి ఆరోగ్యవంతులుగానుందురు పైగా నేయిఅమ్ముకొని లాభముపొందగలరు మనదేశానికి స్విస్ దేశమునుండి పాలడబ్బాలువచ్చుట అవి విరివిగాఖర్చగుట చూచినచో ఇంతకంటే అవమానకరము ఏమియుండదు. ఒక్కదేశము కరొకటిలేను మనఅవు ఒకటి ఆశుఎనిమిదంతలపదం కిలవాలు ఒక్కొక్కఅవు స్విస్సుదేశము లోఇచ్చునని మనరైతులు గమనించితే మనమెట్టి హీనస్థితిలోఉన్నామో గ్రహించుకొనగలము- ఆవులనుపూజించుటలోనే, పంచగవ్యమును మనతప్పులకు క్షమాపణగాభుజించుటలోనే మనసనాతనధర్మరక్షణ మగుచున్నది! ఆవులను ఎవ్వరైనాచంపితే మనసనాతనులకు ఇతర హిందువులకు పట్టరానికోపం వస్తుంది- మేతలేకుండా ఆవులు, ఎద్దులు వేలకొలదిగాచచ్చిపోతే మనకుకోపంరాదు! ఆవులను పోషించకుండా బర్రెలనుపోషించితేకూడా మనకుకోపమురాదు ధరలు పెరుగుటకు పశునష్టము, క్షామము. మొదటికారణమయ్యెను.

ఇకరెండవకారణము వ్యాపారుల కుట్రలు. రైతులెంత తెలివితక్కువవారైతే వ్యాపారులకంతలాభము. రైతులుసంవత్సరంపొడుగున పడరాని అవస్థలుపడిపండించితే వ్యాపారి ఒకదినములో అంతలాభాన్ని తన చాకచక్యముచేత గడించుకొంటాడు- రైతులు విశేషంగా సాహుకార్లకు బానిసలైపోయినారు. సాహుకార్లంటే కోమట్లుమాత్రమేకాదు మార్వాడీలు. పటేలువట్వారీలు దొరలు, దేశముఖులు, దేశపాండ్యాలు, రోహిలాలు- పఠానులు వీరంతాసాహుకారులే. కొందరు ధాన్యమును నాగులుఅనుపేరఇచ్చి రైతులనునాశనంచేస్తారు. కొందరు ప్రపంచములో ఏయితర దేశమందునులేనట్టి నూటికి ౭౦ రూపాయీల వరకు వచ్చేవడ్డీని రైతులనుండి సంపాదించుతారు ప్రభుత్వమువారు ఎక్కువవడ్డీని నిరోధించుకొననము చేసియున్నారుకాని గ్రామాధికారులు కోమట్లు దొరలు నాగులిచ్చేదిమానుకొనలేదు. పఠానులు భయంకరమైనవడ్డీకిచ్చేది తగ్గించుకొలేదు ఎటుతిరిగి తెలివిలేనిరైతులదే లోపము.

ఇంకొకవిధమగు సాహుకారులు ఉన్నారు- వారు ధాన్యమువ్యాపారులు వారుధాన్యంకొనినిలువచేసియుంచుకొన్నారుఇదివారుచేసిన కుతంత్రము-ధాన్యమంతయునిలువగావ్యాపారులకొఠాలలో వుండిపోయినందున ధాన్యంధరలు పెరుగుచు వచ్చినవి. ప్రభుత్వమువారు ఇట్లుచేయకూడదనికఠినమైనఆజ్ఞలిచ్చినారు. మొన్ననేఒకక్రొత్తఆజ్ఞనుప్రసాదించినారు దానిప్రకారము జొన్నలు ౨౦ పల్లాలకంటె ఎక్కువగాను బియ్యము ౧౦ పల్లాలకంటె ఎక్కువగాను నిలువగా ఎవ్వరెవ్వరినద్దనుండునో వారందరు ౧౫ మహారేవరు లోపుగా తమతమతహసీళ్ళకు తెలుపుకోవలెనని ఆజ్ఞాపించినారు తెలుపుకొనకుండిన అట్టివారికిశిక్షజరుగును- ఇదిరైతులకుకూడా వర్తించునని కొందుము. పల్లెలలోధనవంతులైనట్టి పెద్దరైతులవద్ద జొన్నలు, వడ్లు, నిలువగాచాలాధాన్యం ఉండును ప్రభుత్వాజ్ఞలో బియ్యముంటే తెలుపుమన్నారు. మరివడ్లుఉంటే తెలుపవలెనాలేదా అనేమాటను స్పష్టముచేయకపోయిరి ఆవిషయాన్ని స్పష్టముచేయకుండా వడ్లువుండేవారు ఈసంగతితెలియక తమవద్దనిలువయుండేవడ్లనుగురించి తెలుపుకొనకుంటే వారికిశిక్షలుయియ్యకూడదు. కావున ప్రభుత్వోద్దేశమేమో వెంటనేస్పష్టముచేయవలెనని కోరుచున్నాము. అయినను ఇబ్బందిలోపడకుండా వడ్లునిలువవుండే రైతులను ముందుగానే తెలుపుకుంటే బాగుంటుందనిసూచించుచున్నాము

మనరాష్ట్రములో చాలామంది వ్యాపారులు ఎక్కువలాభాలు గడించి రూపాయీలమూటల కట్టుకొనటకై ధాన్యాలు నిలువయుంచి యుందురు అట్టివాటిని గుర్తించి శిక్షించుటఅవసరము- వీరియాచర్యవలన బీదవారునష్టపడుటయేగాక దేశమందు అలజడిమెక్కువై దోపిడీలు,లూటీలు, అల్లరులుఎక్కువ కావచ్చును ఇట్టివాటికొకవిధముగా ఈ వ్యాపారులుకారకులగుచున్నారు వీరికి ధాన్యమునిలువయుంచుకొను అధికారమే మాత్రమునుఉండకూడదు- వీరుకష్టపడి పండించినవారుకారైరి- వీరు తేరకాండ్లు. వీరుసర్కారువారికి ఏరూపముగానైనను పన్నుకాని యితరవిధమగు ద్రవ్యరూపవు ముడుపులనుకానిచెల్లించుకొనువారుకారు- వీరిపైఆదాయముపన్నులేదు. వీరుకరోడిగిరికూడాయియ్యరు- నుంకవుపైకాన్ని కూడాలెక్కించుకొని రైతునెత్తినవేసి బేరాలుచేయుదురు- ఇట్టితేరకాండ్రకు ధాన్యాన్నిఒక్కదినంకూడా నిలువయుంచుకునే అధికారముఉండనేరదు

ధరలుపెరుగుటకు కారణాలుయింకాఉన్నవి మనదేశానికి బర్మా, చీనా, మలయా, తూర్పుఇండియా దీవులనుండి భోజ్యవస్తువులు చాలావచ్చుచుండెను. బియ్యమువిశేషముగా వచ్చుచుండెను అదికాక చక్కెరవంటి వస్తువులుకూడా ఎక్కువగావచ్చుచుండెను- జపాను వారు ఈదేశాల నన్నింటిని కబళించివేసినందున అక్కడనుండిమనకు భోజ్యవస్తువులువచ్చుట నిలచిపోయెను. యుద్ధకాలములో లక్షలకొలదిసైనికులకు తిండిపెట్టవలసియుండును- మన మిత్రమండలివారిసైన్యాలకును పుష్టిగాభోజనముసప్లైచేయవలసియుండును అదితప్పదు- ఈకారణాలచేత వచ్చేసరకుతగ్గిపోయెను- పొయ్యేసరుకుతగ్గలేదు-

అన్నివిషయాలిట్లుండ రైల్వేవ్యాగన్లకరువు కరువులోకరువుగా ఏర్పడెను. ౧౦౦౦౦ రైలువ్యాగన్లు యుద్ధావసరాలనుబట్టి మనకుతక్కువైపోయినవి- ౨౦౦ రైలుయింజనులు తక్కువైనవి దీనివలనకూడా ఎక్కడిధాన్యం అక్కడనేనిలచేకాలమేర్పడింది. రైల్వేవారుశక్తికొలది సప్లైచేసేపోరాటకంలోనే ఉన్నారు కానిడబ్బాలు ఇంజనులులేని పోరాటకం అంతగాఫలించదు- దీనికిగాను ప్రభుత్వమువారు డబ్బాలను ఎక్కువగా తొందరగా నిర్మించు యేర్పాట్లుచేయుటయే ప్రధానకర్తవ్యముగా నుండును. యుద్ధానికి అవసరమగువాటిని తగ్గించుమని ఎవ్వరునుచెప్పరు- అది కూడదుకూడా కానివేరేడబ్బాలను నిర్మించుట కష్టముకాదు- ఈపనినితొందరగాచేయుదురని అభిప్రాయపడుచున్నాము-

మొత్తానికి ధరలుపెరుగకుండా నిరోధించవలెను- నగరాలలో కట్టెలకరువుకూడాఏర్పడింది- వాటిధరమూడంతలకుపైగాపెరిగిపోయింది- కూరగాయలు సైన్యాలకొరకు ఎగుమతియగుచుండుటచేత విపరీతంగా వాటిధరకూడా పెరిగిపోయింది ధనికులైనవారు ఏది ఎట్లైనను లెక్కపెట్టరు- కానిబీదలే ఎక్కువగాఉండే మనదేశములో వారిస్థితిఘోరమైపోవును సంఘములోని జనసామాన్యములో భీతావహము, అలజడి, వ్యాపించకుండా ప్రభుత్వమువారు ఇదివరలోచేసినవేకాక ఇప్పుడుచేయుచున్నవేకాక ఇంకాయెక్కువ కట్టుదిట్టములు చేసి అనుగ్రహింతురుగాక

తూకం

రేపటినుండి మొత్తంనిజామురాష్ట్రములోని సర్కారీవ్యవసాయమార్కెటులలో ధాన్యముకొలతలకు మారుగా తూకముచేయవలయునని ప్రభుత్వమువారుశాసించినారు. మరియు పల్లెలలో కూడా ఇదేఆచారంఉండవలెనని శాసింపనున్నారని తెలిపినారు. ఏదైనావరే ఒకేపద్ధతి రాష్ట్రమందంతటనుఉండవలెను- మరియుతూకములలోకూడాభేదాలున్నవి కొలతలలోభేదాలున్నవి- పుట్టిఅంటే ఒక్కొక్కప్రాంతములో ఒకవిధమగుపరిమాణముకలదు- తూకాలలోను కచ్చాపక్కాసేర్ల భేదాలున్నవి- సేర్లకు మళ్ళీ ఒక్కొక్కప్రాంతములో కొన్ని తులాల భేదములతోవ్యవహరించుతారు- సేర్లలో కొత్తసేరుపాతసేరు ముద్రగలసేరు ముద్రలేనిది- కొయ్యసేరు కూలిసేరు అనుభేదాలున్నవి- ఇంతవరకు హైద్రాబాదునగరములో ధాన్యమునుతక్కెళ్లలోతూచేవారు- పండ్లనుకూడాతూచియున్నారు- ఏదివట్టినాతూకమే- ఇతరప్రాంతాలలో ఈఆచారంలేదు- అయితే ఏదిఅనుకూలమో గ్రహించవలెను- వ్యాపారం తొందరగాసాగవలెనంటే ధాన్యముకొలుచుటయే మంచిది- కొన్నిప్రాంతాలలో సేర్లతోకొలిచేదికూడా ఆలస్యమని మానికలకుండలను చేయించియుంచుతారు- కొందరురాగితోను ఇత్తడితోను ౩౦ సేర్లుసరిగాపట్టేకాగులను చేయించివాటితోకొలుతురు- అటుకాక ఇకముందు త్రాసుపట్టితూకం చేయవలెనంటే చాలాఆలస్యమగును పైగా త్రాసులో మోసంకూడా చాలాఉంటుంది తూకాలమోసంఉంటుంది- త్రాసుపట్టేవాడు మహాచాకచక్యంతో మోసంచేసిఅమాయకులకండ్లలోను నోళ్ళలోను దుమ్ముకొట్టేఅవకాశకలిండి- సేర్లలోఅట్టిఅవకాశాలుండవు-

---

వైస్రాయిగారి క్రొత్తకార్యక్రమము

బ్రిటిషుయుద్ధమంత్రివర్గంలో భారతీయ ప్రతినిధి

వైస్రాయిగారికార్యవర్గమునకు గావింపబడిన ఈక్రిందినియామకములను బ్రిటిషుప్రభుత్వ అంగీకరించెదనని ప్రభుత్వమువారు ప్రకటనగావించినారు -

సర్-సి.పి.రామస్వామిఅయ్యరుగారు శ్రీశ్రీ రైట్ఆనరబిల్ సర్ అక్బరుహైదరీగారి స్థానంలో "ఇన్ఫర్మేషను (ప్రకటన) శాఖసభ్యుడుగా నుందురు.

సర్-జే-పి- శ్రీవత్సవాగారు, కే-కే-డా-రాఘవేంద్రరావుగారిస్థానే సివిల్ డిఫెన్సు (పౌరరక్షణము) శాఖసభ్యుడుగా నుండును- యుద్ధప్రవాణాశాఖను (వారుట్రాన్సుపోర్టు) టపా విమానాలశాఖకునువనసగా సర్-ఇ.సి- బెంథాలు ఖాన్ బహాదూర్ సర్ మహమ్మదు ఉస్మానుగారలు-ఇదివరకుఈరెండుశాఖలుకలిసి"కమ్యూనికేషన్సుశాఖ"అని పిలువబడుచుండెను-ఇదివరకు ఆంధ్రుడుగారిచేతులలో నుండెను- సర్ ఆంధ్రూగారుఅస్సాము గవర్నరుగా వెళ్ళుచుండుటచేత వారిస్థానము బెంథాల్, ఉస్మానుగారలు నియమింపబడిరి

గా-మాలిక సర్ ఫిరోజ్ ఖాన్ నూనుగారు 'డిఫెన్సు'(దేశరక్షణము) శాఖసభ్యుడుగా నియమింపబడెను-

వాణిజ్యశాఖసభ్యుడుగా గా-ఎన్-ఆర్-సర్కారుగారు గా-ది-బి- సర్ రామస్వామి మొదలియారుగారిస్థానే నియమింపబడిరి-మొదల్యారుగారు యుద్ధమంత్రివర్గములో భారతదేశప్రతినిధిగా వెళ్ళుచున్నారు- వీరులండనులో యుద్ధమంత్రివర్గసభ్యుడుగా నున్నను వైస్రాయిగారికార్యవర్గసభ్యుడుగా నుందురు-

విద్య, ఆరోగ్యభూ, భూశాఖసభ్యుడుగా గా-సర్కారుగారిస్థానే సర్ జోగేంద్ర సింగుగారు నియమింపబడిరి-

లేబరుడిపార్టుమెంటు సభ్యుడుగా గా- మలిక సర్ ఫిరోజ్ ఖాను నూనుగారిస్థానంలో డా బి-ఆర్-అంబేడుకరుగారు నియమింపబడిరి-

ప్రధానసేనాధిపతికాఖ యికమీద యుద్ధశాఖయని పిలువబడును-

క్రొత్తదేశరక్షణశాఖమంత్రి యిప్పుడు డిఫెన్సుకో-ఆర్డినేషను డిపార్టుమెంటువారు చేయుచున్న పనికిమాత్రమేగాకసివిల్ డిఫెన్సు డిపార్టుమెంటులో సంతర్భాగముకాని యితరదేశరక్షణకార్యములకుకూడ బాధ్యుడైయుండును-

ఇదివరకుకార్యవర్గసభలో ౧౨మంది సభ్యులుండిరి-ఇప్పుడు౧౫మందియుందురు వీరిలో౧౧మందిఅనధికారులు భారతీయులు ఒకఅనది కారుఐరోపీయుసభ్యుడు, ముగ్గురు ప్రభుత్వోద్యోగులుఐరోపీయులు (సర్వసేనాధిపతివీరిలో చేరియున్నారు) యుద్ధముప్రారంభమైనప్పుడు కార్యవర్గములో ౩గురుమాత్రముండిరి- వీరిలోముగ్గురుభారతీయులు ౧౯౪౧జులైలో ౫క్రొత్తశాఖలనుకల్పించి వానికిభారతీయులను నియమించియుండిరి-ఇప్పుడుభారతీయులసంఖ్య పదునొకండగుచున్నది-

యుద్ధమంత్రివర్గములో భారతదేశ ప్రతినిధులగువరిసరు సంస్థానాధీశుడగు జాంసాహెబుగారికిని యితరఆధినివేశప్రతినిధులతో సమానము గుహోదావుండును-సర్ రామస్వామి మొదల్యారుగారులండనులోనున్న సమయమున వైస్రాయికార్యనిర్వాహకసంఘసభ్యుడుగా నుండును-

---

హైదారాబాదునగరమున ఏ- ఆర్- పి- శిక్షణ

హైదారాబాదునగరములో ఎ-ఆర్-పి-శిక్షణకేంద్రములనుస్థాపించి గవర్నమెంటువారు ప్రజకు ఎ-ఆర్-పి-శిక్షణ నిప్పించుచున్నారు-అక్షలకొలది ధనము ఖర్చుపెట్టి ప్రజలరక్షణార్థము ఏర్పాట్లుచేయుచున్నారు, ఇదిమహోన్నతవహించిన నిజాంప్రభువరేణ్యులకు తమప్రజలపైగలశ్రేమాతిశయమువలను వెల్లడిచేయుచున్నది కానిఎ-ఆర్-పి-శిక్షణ కేవలముఉర్దూభాషతో బోధించుచున్నారు హైదారాబాదులో చాలమంది ఉర్దూభాషమాట్లాడగలరుగాని వ్రాయుటనెరగరు- దీనివలన ఏకొద్దిమందియో మాత్రమే ఎ-ఆర్-పి-శిక్షణనుండి లాభమునొందుచున్నారు- ఎ-ఆర్-పి-రక్షణ మరియు ప్రథమచికిత్స (First aid) విషయములంఏకొద్దిమందిమాత్రమునకేకాక జనసామాన్యమునకందుబాటులోనున్న చాలఉపయోగకరముగానుండును-అప్పుడే వి"నవదాడులసమయమునఎవరికివారుజాగ్రత్తగారక్షణచేసికొనగలుగుదురు కాబట్టిఎ-ఆర్-పి-శిక్షణమరియు ప్రసమచికిత్సలను ఉర్దూరానివారికి వారివారి మాతృభాషలలోకూడ నేర్పాటుచేసినసర్కారువారు ప్రజలకుచాలమేలుచేసినవారగుదురు ప్రభుత్వమువారీవిషయమున శ్రద్ధవహింతురుగాక-ఇయ్యది నాప్రార్థనము-

రామరాజు,
కాలింగ

హైదరాబాదుయుద్ధనిధికి ౨౩ జమాదీ౧౬౫౧ ఆనాటివరకుహాలీరూ౬౩౦౭౫౧-౧-౧౦లు మకల్లారుయూ౧౨౫౧౧౧౨-౩-౨లును ఒకేసారియిచ్చుమొత్తముఏరాశముద్వారా౯౬౦౯౮౦-౧౧ హాలీలుమరూ౨౦౭౫౬=౩=౧౦లుకల్దారులనుఅదేతేదీవరకులభించినవిఇట్లు మొత్తము ఆనాటివరకు హాలీరు౩౧౨౪౫౦-౨-౫లును కల్దారు ౧౪౫౫౬౭=౧౪=౭లను లభించినవి

అక్కారంచెరువు వరంగల్ జిల్లాలోనిది దానివిప్రశాపరుద్రచక్రవర్తి ౬౦౦ఏండ్లక్రిందటనిర్మించియుండెను- హైదరాబాదు ప్రభుత్వమువారు దానివివాగుచేసివిస్తరించుటకుగాను ఒకలక్షరూపాయిలనుఏర్పాటుచేసినారు అంతే సంవత్సరం ౧౭౦౦౦వ్యయముచేసినారు- ఇదివ౫మైళ్ళచదురపుమైళ్ళవ్యభూమికి నీరుసప్లై చేయగలదు,

న, మెహిదీనవాజ్ జంగు బ గారు బల్దియాశాసనమునుచేయుటకై రాజ్యాంగ కచ్చేరిలోనికివెళ్ళుచున్నారు ౨ఫెహ్రువరునుండి వారిస్థానంలో మెహరలీఫాజిల్ గారు పనిచేయుదురు

గా౹౹ అబ్దులజీజుమంత్రిగారు కొన్నిదినాలనుండ జబ్బుతోనుండిరి- పైగావారుమొన్నక్రిందపడిరి ఎముకవిరిగింది- మంచపట్టినారు చికిత్సజరుగుచుంది వారిక్షేమాదికములను ఘనత నిజాంనవాబుగారు స్వయముగా కడవకడవవిచారించుకొనుచున్నారు-

స్థానిక వార్తలు

తే ౩-౭-౪౨ శుక్రవారంనాడు బొలారం లో దయానంద మెడికల్ హాల్ లో శ్రీమాన్ పం. డి. వి. స్వామిగారిఅధ్యక్షతక్రింద ఒక సభజరుగగా "బొలారంప్రజలలో నైతిక, ధార్మిక సామాజిక, జాగృతికొరకు స్థిరపుటకై ఆర్యన్ లీగ్, బొలారం(ద.) అనుపేరుతో ఒకసంఘము స్థాపింపబడెను- మరియుఈక్రిందివిధము గాకార్యకర్తలు ఎన్నుకొనబడిరి-

అధ్యక్షుడు- శ్రీ- డా-వి-ఆర్- రామకృష్ణారెడ్డిగారు కార్యదర్శి -శ్రీ- పి- అంకయ్యగుప్తగారు లీగ్ యాజమాన్యమున వైదికధర్మప్రచారముతోపాటు రాత్రిపాఠశాల వయోజన పాఠశాల వాచనాలయముసహితము నడిపించు ఏర్పాట్లుజర్పబడినవి-

ఈసంస్థలో గౌరవప్రచారకులుగా పనిచేయుటకు శ్రీ-పం-డి వి-స్వామిగారు దయతో అంగీకరించినారు-

* * * * * *

స్వ-విశ్వ్యి ౧౧-౬-౧౯౫౧,

హైదరాబాదునగరంలో పెద్దిరెడ్డియ్య గారి ఆధిపత్యమునఉన్న తపరీక్షలలో గెలిచినవారికిగత శుక్రవారం ౧౧-౬-౧౯౫౧, రాజాప్రతాపగీర్జి కోఠీలో అభినందనముతెలుపుచు సభ జర్పిరి- హైద్రాబాదు సికింద్రాబాదునుండి మున్నూరు కాపు, కాపువాయకులుసభలోపాల్గొనిరి- కార్యదర్శులగు వి-విశ్వనాథంగారు అభినందన పత్రము చదివిరి- దానికిజవాబుగ హైద్రాబాదు సికింద్రాబాదునుండివచ్చిన విద్యార్థులొపంగిరి నాయకులనుండి యస్-వెంకటస్వామి వకీలుగారు ఉత్తీర్ణులైనవారిని ప్రశంసించిరి- ఇదంతియుకాపు,మున్నూరు కాపునవయువకమండలివారి యాజమాన్యములజరిగినది-

* * *

౧౯౫౧మాసేవరుబాటినుండి మొత్తం హైద్రాబాదు రాష్ట్రములో వ్యవసాయ మార్కెటు అన్నింటిలో ధాన్యములను కొలచుటకునూరుగాకూకము చేసిఅమల్పరిచియుండునని ప్రభుత్వము వారుశాసించియున్నారు- ౧౨౦సేర్ల తూకం ఒకపల్లాప్రకారం నిర్ణయించబడినది- గ్రామములో కూడఇదేపద్ధతిని ఏర్పాటుచేయుటకు ప్రభుత్వమువా రాలోచించుచున్నారు

* * *

ఎల్-ఎల్-ఎం- తరగతులు ప్రారంభ ౫౦-౫-౩౦౫౦౧ంనుండి౧౦-౩౦౫౦వరకు ప్రతిదినము ఏర్పాటైనవి-

ఆంధ్రసోదరీమణులకు హెచ్చరిక

ఇంతవరకును శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషానిలయమున పురుషులకుమాత్రమేగ్రంథ-పత్రికాపఠనసౌకర్యము ఏర్పడియున్నవి- కానిబాదాపు మూడువేలకు సోదరీమణులు నిలయసభ్యత్వమును వహించి, ఆదరాభిమానములను జూపుచున్నప్పుడు, వారికికూడతగినసౌకర్యములు కల్గించుట మాబాధ్యతాధర్మమనినిశ్చయించి, యీ నెల తేది ప్రారంభముదయము౮గంటలనుండియు శ్రీమతి కొరకయిస్పెషలుమీద ఏర్పాట్లుచేసితిమి- కొందఱుమహిళలు యోదార్య ప్రోత్సాహములవలన,సుమారుదు సుకరపు పత్రికలువచ్చినవి-నిలయ సభ్యులు రాంద్రకీవిషయము తెలుపబడుచుగా, వెంటనేయామె మెదటమును కనుటలో పఠనకొఱకు కొందఱుపత్రికల నిత్యపఠనమునకైవచ్చి లాభమును పొందుటకంగీకరించిరి-సంఘాభివృద్ధిని కాంక్షించుసోదరీమణులు, ఇట్టిఅవకాశమును జారి పోనీయక తమతోబాటువిమిత్రురాండ్రనుగూడ తోడుకొనివచ్చి మాయుద్యమమును సఫలము గర్తురని యాశించుచున్నాము

విధేయుడు

బిదురు వెంకటశేషయ్య,

* * * * *

గురుపుచెల, గురుపుభాయిలని గోపాయాలు లో ఏర్పాట్లున్నవి-ఇకముందు ఏగురు వైన తనఅనంతరముశిష్యునికి మఠాధిపత్యంఇచ్చెఅతడు సంభిరాడుగాఉండవలెననియు ఈక్రిందివిషయము లకులోబడియుండవలెననియు హైద్రాబాదుప్రభుత్వము వారు శాసించియున్నారు-

శిష్యుడు రాష్ట్రములో నివాసిగా ఉండవలెను ప్రభుత్వమునకు వ్యతిరేకముగా ప్రచారముచేయువాడుగాఉండగూడదు ఏఆశ్రమసంఘముతోను సభ్యుడుగాఉండగూడదు-ఏనేరములును శిక్షితుడుకాగూడదు-సత్ప్రవర్తనకైఅతనినుండి జమానతుకోరియుండగూడదు-అట్టివారుండినచోవారిని తొలగించిమరియేవారిని ఎన్నుకొనుటకై మఠాధికారులకు ఆజ్ఞాపించెదరు-

* * *

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయం సుల్తానుబజారు హైదరాబాదుదక్కను లోజులై మంగళవారము సాయంకాలము ౬-౩౦గంటలకు నూతన జీవితముపరప్రభావమునుగూర్చి శ్రీయుత దాచూరిజయ్యా, ఎస్-డి-గారు ఉపన్యసించెదరు-

వృత్తివిద్యకై ప్రత్యేకముగ ఏర్పాట్లను ప్రభుత్వమువారుచేసినారు- దానినివిచారించుకొనుటకైఒక అధికారులసంఘమును ఏర్పాటుచేసినారు-

*

హైద్రాబాదునగరమందలి శ్రీగోండ్యాల వెంటయ్యగారు మున్నూరుకాపువసతిగృహమునకు వారిపుత్రికమరియుపౌత్రివివాహసందర్భమున రూ౧౧౬-ఇచ్చి కృతజ్ఞతలకు పాత్రులైనారు

* * *

వి- రా- ఆంధ్రమహాసభా జిల్లాకమిటీ వరంగల్ జిల్లాలోని మహబూబాబాదులో రక్షకభటులవలన జరుగుచున్న దని తెలియుచున్నది- అందుతపవిషయమునుగురించి, ఆంధ్రమహాసభలో అభిప్రాయభేదములు కలిగినవిషయము ఆలోచించుటనుగురించి వర్కి-రీజిల్లాసభలలో పాల్గొన్నవారుకూడవారికివిషయమై డీస్ట్రిక్టకలెక్టరుగారితోకూడ ఆలోచించుచున్నారు-

* * *

నల్లగొండలో పం-నరేంద్రజీ గారు మూడునాలుసభలు చేసి యుపన్యసించిరి-వారుమిర్యాలగూడ జానూర్యాపేట ఖమ్మంవరంగల్ ప్రాంతములలోపర్యటనముచేసి హైద్రాబాదుకు వెళ్లనున్నారు-

* *

గతదసరాపండుగనాడు సెలవుతీసుకొంటూ తోరణపుచేసిరని తుమ్మిలో గోవిందరావుబత్వే ధనరాజ్ మల్లికార్జునబత్వే,మోహన్‌లాల్,మురళీధర్, శంకరలాలుదశరథ, మున్నగువారిపైపోలీసువారుఅభియోగమునుజరిపియుండిరి-వారునేరముచేసినట్లు స్థిరపడినందునకోర్టువారు వారికైగ౧నుండి ౨౦రూ-వరకు జుర్మానావిధించిరి-

*

హైద్రాబాదునగరములో కొన్నిదినాలనుండి ఎవరో రహస్యంగా ప్రభుత్వానికి వ్యతిరేకముగా ఏవో ప్రచారములుగోడలకంటించుచుండుట తుదకు వారిజాడలనుపోలీసువారు గుర్తుపట్టి గతవారము కొన్నియిండ్లుసోదాచేసికొందరిని పట్టుకొన్నట్లు వార్తలుపత్రికలో ప్రకటింపబడెను-

అందుచిక్కినందు చౌధరీఅనేవారొకరు అతని ఇంట్లోఒక సైక్లోస్టైల్ మిషనున్నూ మరికొన్నికరపత్రాలున్నూ లభించినవట అక్కడ ఆనేకులుగాదిని కూడాపోలీసు వారుఅరెస్టుచేసినారు- వారియింట్లోజవాహర్లాల్ నెహ్రూ జీవితం హిందీపుస్తకమొకటి జప్తిచేసుకొని తీసుకొనిపోయినారు-జూలై నాడుపోలీసు వారు జయచంద్ జైనుగారిని వారియితరన్నేహితులనుకొందరిని అరెస్టుచేసిరి-వారినుండిపోలీసువారు వాజ్మూలంతీసుకొన్నారు-దానినిబట్టి యింకాకొందరిని పట్టుకొననున్నారని అనుకొనబడుచున్నది-

నయ్యాదునిజాముద్దీన్ మహబూబునగరు మున్సిఫ్ గారు హైద్రాబాదులో రెండవ తాల్లూకాదారుగా జింపయినారు-

* *

హైద్రాబాదు విద్యార్థిమహాసభ ౧౬-౧౭ జూలై తేదీలలోజరుగనున్నది

గొ-సర్- రామస్వామి మొదలియారు గారు శుక్రవారము-జూలైనాడు హైద్రాబాదు నుండి మద్రాసుకు వెళ్ళిరి-

* * *

నాందేడుజిల్లాలో చాలాగొప్పవర్షాలుకురిసినవి-జిల్లాలోగతవారంవరకే ౧౫అంగుళాలకు పైగాకురిసినది- ఒకఅస్తి తాలూకాలోమాత్రమే ౨౧అమర్దాదువరకే ౧౫అంగుళాలవర్షంకురిసింది ౧౦అమర్దాదునాడుఒక్క-నాడే ౭అంగుళాల వర్షంపడింది-ఈసంవత్సరము నాందేడు జిల్లాలో ఆబ్కారీశాఖలో ప్రభుత్వానికి ౧౨౭౦౦౦రూపాయిలఎక్కువగాలభించినవి

భారతీయసమస్య

పునరాలోచనగావించుడిద్దేశ్యం బ్రిటనుకు లేదు

కామన్సుసభలో అమెరిగారిప్రకటన

బ్రిటిష్ ప్రభుత్వమువారు మరలభారతదేశస్వాతంత్ర్యమువిషయములో భారతీయప్రజాప్రతినిధులతో రాయబారములనుప్రారంభింతురా ?" అని జూలై౨వతేదీన పార్లమెంటుకామన్సుసభలో కాంగ్రెసుసభ్యులడిగిరి దానికిఇండియామంత్రి అమెరీగారిట్లు జవాబుచెప్పిరి -

"మేమిదివరకుచేసినసూచనల ఆవరికిలోబడిఇండియాలోరెండోఒకప్రజాప్రతినిధి సంఘమువారు సూచనలనుచేసినయెడల వాటినివినుటకుసిద్ధముగా యెల్లప్పుడునిశ్చయంగా నే ఉండవలెనని యిదివరకు చేయబడినప్రకటనలవల్ల స్పష్టమగుచున్నది" జూలై౨వతేదీన బ్రిటిషుపార్లమెంటుకామన్సుసభలో కార్మికపక్షమునకుచేరిన గార్డను మెక్‌నీల్లుగారు ... రాయబారాలను ప్రారంభించుటకు బ్రిటిషు ప్రభుత్వము వారు స్వయముగా ఏమైనా చేతురా?" అనిఅడిగిరి-

అమెరీ గారుఏమీ చెయ్యరండి" అని జవాబిచ్చిరి- స్వతంత్రపక్షమునకుచేరిన విలియంబ్రౌనుగారు-గాంధిమహాత్ము డిటీవలచేసిన ప్రకటనవల్ల బ్రిటిషుప్రభుత్వమువారు క్రొత్తపద్ధతిని రాయబారాలనుజరుపుటకవకాశము కలిగినదేమో ఆలోచింపరా?" అని అడిగిరి-

అమెరీగారుజవాబు చెప్పలేదు-

అఖిలభారత డిటెనూల దినము

యస్- యమ్- జోషీగారిట్లు ఒక ప్రకటన చేసినారు -

౧౯౪౧వసంవత్సరమధ్యలో ఇండియాప్రభుత్వమువారు అన్నిరాష్ట్రములలోను డిటెనూలవిషయమై ఒకపెద్దఅధికారిచేవిచారణచేయుదనని వాగ్దానమిచ్చియుండిరి- "డిటెనూలుకొన్నిప్రభుత్వమువారును కొన్నిరాష్ట్రీయప్రభుత్వాలును కమిటీలను ఏర్పాటుచేసి డిటెనూలనుసమాధానముల కొసగుటకైకోరియుండెను- ఈలోగా కొన్నిరాష్ట్రములలో కొద్దిమందిడిటెనూలువదలివేయబడిరి- కానిఆకమిటీలనివేదికలింకను ప్రకటితములుకాలేదు కొందఱుడిటెనూలింకను జైళ్ళలోనున్నారు-

భారతదేశంలో ప్రజలు,ఇక మేలుకొని ఇండియాప్రభుత్వమువారిని రాష్ట్రీయప్రభుత్వములను ఆడిటెనూలనువదలవలెను- లేదా వారలకున్యాయస్థానాలలో న్యాయమైనవిచారణచేయించవలెనని అడుగదగినసమయమువచ్చినది-

"ప్రభుత్వములుతమతమ విధులనువిశ్వసముగ నిర్వర్తించునట్లుచేయుటకై జూలైౠవతేదీన ఈకోరికను బలపరచుటకుసభలను ఊరేగింపులను జరుపవలెను- ఈడిటెనూలలోఆనేకులు ట్రేడ్ యూనియన్లలోను, కిసాన్ సంఘాలలోను పనిచేయువారలైయున్నారు- గనుకతలఖిలభారతడిటెనూలవిముక్తిదినమున ఆసంఘాలు జయప్రదము చేయవలెనని నేనుప్రత్యేకముగా కోరుచున్నాను."

హరిజన సేవకసంఘం

(ఖమ్మంమెట్టు)

అంటుదోషనిర్మూలనమునకై యీ సంఘము చాలాకృషిసల్పుచున్నది-రాష్ట్రీయనాయకుల చేతను, ప్రభుత్వఅధికారులచేతను ప్రశంసలనుపొందినది అనేకులఅభిమానాన్ని సంపాదించింది- విద్యాభివృద్ధికైవిరివిగాకృషిసల్పుతూవుంది- పాఠశాలలంటివిన్నదుపుతూవుంది హాస్టల్ కట్టడాన్ని దాదాపుపూర్తి చేయుచున్నది- పోషణభారం హెచ్చింది ప్రజలసహాయాన్ని అర్థిస్తున్నది-వార్షికంగాయీలాగుప్రజల సహాయాన్ని పొందసంకల్పించింది-

ప్రధానపోషకులు	రూ ౫౦-౦-౦
పోషకులు	,, ౨౫-౦-౦
సహాయకులు	,, ౧౦-౦-౦
అభిమానులు ...	రూ ౫-౦-౦

ఉద్యమమున అభిమానముగల ప్రతివారును, తప్పకతమచందాలను కార్యదర్శిగారికి పంపిప్రోత్సహించ ప్రార్థన ఇట్లు

ఖమ్మంమెట్టు, ది. ౧౬-౬-౪౨ — యల్లాప్రగడకృష్ణమూర్తి, హరిజనసేవకుడు

హైద్రాబాదుబజారుధరలు

౩-౬-౧౯౫౧ఫ.

పల్లా ౧కి ౧౨౦ సేర్లతూకము ధరలిట్లు వుండెను

వివరము	పల్లా ౧కి ధర
	రూ. అ. పై.
బీబీనగరి జొన్నలు	౨౪ నుండి ౨౪ వరకు
పచ్చజొన్నలు	౨౭-౨౭
ఢిల్లీగోధుమలు	౨౭, ౨౭ ౪ ౦
రాంపూరగడ్డ	౨౮-౨౯
నాసర్గాం	[illegible]
,,	[illegible]
ఆర్మూటి	[illegible]
,,	[illegible]
కోనాముణి	[illegible]
బియ్యములు	[illegible]
తేనూరి	[illegible]
గోధుమలు	[illegible]
అన్నపురి	[illegible]
ఉప్పి	[illegible] సర్కారువరకు
అమ్మెరీ	[illegible]
పోటిచెట్టు	[illegible]
ఎర్రగోధుమలు	[illegible]
తెల్ల కొన్నలు	౧౧నుండి ౧౧ వరకు
పచ్చకొన్నలు	[illegible]
పెసరలు	[illegible]
కందులు రౌంగరి	[illegible]
మినుములు	౧౩ ౦ ౦
అంతరా	[illegible] ౦
నువ్వులు	౧౪ ౦ ౦

పప్పులు

పెసర పప్పు	౩౩
కంది ,,	౩౪
సీతపెసర,,	౩౬
ఉలవ ,,	[illegible] ౦ ౦
మినుము ,,	
పెసర ,,	[illegible] ౦ ౦
బెల్లము	[illegible]
చక్కె	[illegible]
పుట్లికట్ట	[illegible]
వరుగు మారేడు	[illegible]
చక్కెర మణుగు [౪౦ సేర్లు]	
జావా ,,	[illegible] ౦ ౦
బొంబాయి ,,	[illegible] ౦ ౦
మద్రాసు ,,	[illegible] ౦
నిజామాబాదు ,,	[illegible] ౦
ఎర్రచక్కెర ,, పల్లె	[illegible]
కర్రచక్కెర ,,	[illegible] ౦ ౦
ఎల్లిపాయ మణుగు	[illegible]
ఆల్లం ,,	[illegible]
మణుగు ౧౨ సే	
కొబ్బెరమానె	,, ౧౧ ౦ ౦
నువ్వులనూనె	,, [illegible] ౦
మంచిగుమ్మనూనె	,, [illegible] ౦
వేరుసెనగనూనె	,, [illegible] ౦
కిరోసిన్ (క్యాన్, ౧పీపా)	[illegible]
నెయ్యి మణుగు ౪౦ సేర్లు	
ఉదయ నెయ్యి ,,	[illegible] ౦ ౦
తెలంగాణా ,,	[illegible] ౦ ౦
వనస్పతి నెయ్యి ౧కి	[illegible] ౦
ఆముదాలు బస్తా ,,	౧౧ ౦ ౦
వేరుసెనగ ,,	[illegible] ౦
పప్పు ,,	[illegible] ౦ ౦
బంగారు తులం ౧కి	[illegible]
వెండి ౧౦౦ తు	[illegible]
,, తు ౧కి	౦ ౧౫ ౦
గినీ ౧కి	[illegible]

మాంసం

పాలి మేక్ డబ్బి	[illegible]
కల్లా యస్ పాటి	[illegible]

కల్లు-నిమ్మకాయ ధరలు ఇది ఎలా కూడా ఉండు ప్రకటించినట్లు యున్నవి. మారలేదు.

బొంబాయి ధరలు

రూ. అ. పై.

(జూలై ౩ వ తేదీన)

వెండి (తయారు)	తులాలు౧౦౦కి	౧౫-౦-౦
,, (౧వ వాయిదా)	తు ౧౦౦కి	[illegible]
బంగారు (తయారు)	తులం ౧కి	౫౨-౦-౦
,, (౧వ వాయిదా) ,,		౫౧-౧౪-౦

గమనిక:-

ధరలు వీలైనంతవరకు సరిగ్గానున్నట్లుగా తెలుపుచుందుము- అయినను ఏదైన పొరపాట్లుండిన దానికి పత్రికవారు బాధ్యులుకారు.

కొనేవారు జాగ్రత్త

ఇందుమూలముగా అందరకు తెలియజేయుట యేమనగా—రంగరాజు రంగనాయకమ్మ జవుజె తిమ్మయ్యసాకీన్ మూసగోడు తా॥ నల్లగొండ గారు చనిపోయినది ౧౩౫౧ ఫసలీ నాడు మరణించినది—వారికి మునగోడులో కొన్ని భూములున్నవి—వారు బ్రతికి యుండగా పులిజాల జానకిరాంరావు వల్లు అచ్యుతరావు సా॥ తెరెటుపల్లి తా॥ మర్రిగూడెం ముఖ్తారు గావుండి వారియొక్క పర్యాటరి మరియు ఖాజగి పనులన్నియు చూచుచుండిరి—పైరంగనాయకమ్మ గారు చనిపోయినతదుపరి ముఖ్తారు అచ్యుతరావుగారు ఆమెగారి భూములను అమ్మివేసి తనవతనుకు పోదలచినట్లు తెలియుచున్నది కాని అట్లు అమ్ముటకు వారికి ఏవిధమైన హక్కులేదు—రంగనాయకమ్మగారి వారసులము నేను, నాయొక్క యిద్దరు తమ్ములు తప్ప యితరులెవ్వరు లేరు—కనుక రంగనాయకమ్మగారి భూములను మా అనుజ్ఞలేని యెవరును కొనుట, రహేన్ పెట్టుకొనట మొదలగు వ్యవహారములు జరుప వద్దు—యిందుకు వ్యతిరేకముగా జరిపిన యెడల కొన్నవారి పైకమునకు మా జిమ్మేదారి లేక పోవుటయేగాక అందువల్ల మాకు కలుగు కష్టనష్టములకును వారే బాధ్యులగుదురు

యిట్లు
రంగరాజు లక్ష్మారావు

గాంధిమహాత్ముని అయిదంశముల ప్రణాళిక

గాంధిమహాత్ముడు "హరిజన్" లో ఈక్రింది వ్యాసము వ్రాసినారు,—

బ్రిటిషు అధికారము ఇక్కడినుండి తొలిగిపోవలెనను నాసూచనయందు రెండు చర్యలు సూచితములైనవి. ఒకటి ఇపుడు వచ్చిన ఉపద్రవమును తప్పించుకొనుట, రెండవది బ్రిటిషు అధికారము నుండి విడుదల పొందుట. రెండవదానికి అలస్యము కావచ్చును దాని సంపూర్ణమైన అర్థమును గురించి చాల గందరగోళమున్నది. ఎప్పుడు వచ్చు ప్రశ్నలకు అప్పుడు సమాధానము కొసగుటకు నాశక్తి కొలది నేను యత్నించుచున్నాను.

మొదటిదాని విషయములో అలస్యముకగదు బ్రిటిషువారు వెళ్ళిపోవలెనని మాటతో నిమిత్తము దానివిషయములో చేయతగినపని ఏదో చేసి తీరవలెను ౧ సేనల వర్తనము ౨. రాజన్న ఉప్పుకరవు ౩. ఆహారపదార్థముల కంట్రోలు, ౪. సేనకొరకై లేచిపోవుట, ౫. యూరపియనులు ఆంగ్లోఇండియనులు, ఆంగ్లోజర్మనులకును నోకమైన భారతీయులకును మధ్య పక్షపాతము—వీటికి సంబంధించిన పనులు మొదటిరకమువి

మొదటి అంశము విషయములో శాసనమున్న పరిజాలిప్రాయమున్న సంపూర్ణముగా ప్రజలపక్షమునే యున్నది ప్రభుత్వవ్యవస్థ ఎపుడు గాని నెమ్మదిగా పనిచేయును, అందులోను ఇపుడు దానిపనియంతయు మొదట సైనికశాఖపైపుడుండుటవల్ల ఈమాంద్యమెక్కువ. కాబట్టి ప్రజలు ఏదుష్ప్రవర్తకులనుండి గాని ఆత్మరక్షణగావించుకొనుట ఎరిగియుండవలెను ఇందుతో హింస నవలంబించవలెనా అహింసనా అను ప్రశ్న కేతావులేదు. అహింసాపద్ధతి ఎపుడుగాని ఉత్తమమైనదనుమాటకు సంశయములేదు— కాని సహజముగా అపద్ధతిచేతగానిచోట హింసామార్గము అవసరము గౌరవమయినదికూడ, ఈవిషయమున చేతులుముడుచుకొని యూరకుండుట కేవలము పిరికితనము, అపౌరుషము ఏవిధానగాని దానిని వదలుకొనవలెను— ఉత్తరదేశంలో స్టేషనులయందు ప్లాట్ ఫారములమీద వస్తువులు అమ్మువారలందరకు ఆత్మరక్షణను శిక్షణగా ఏర్పడితే వారనియు అందువల్ల అస్టేషనులయందు సేనలు జాగ్రత్తగానున్నవనియు పండిత నెహ్రూగారు నాతో చెప్పినారు

ఉప్పుకరవు విషయంలో, శాసనము ప్రజలకనుకూలముగాలేదు— కాని హక్కుసంపూర్ణముగా వారలపక్షములోనున్నది గాంధి—ఇర్విను ఒడంబడికలో ఉప్పునుగురించిన షరతు ప్రభుత్వమువారి ఉదారమయిన అర్థముచేసి వీలైనచోటనెల్ల ప్రజలు ఉప్పు చేసికొనుటకు అనుమతించిరని తెలిసికొనుచున్నాను. అరెస్టు కానున్న సిద్ధపడి ఉప్పుచేసికొనుటకై నేనువారలను కోరుచున్నాను— అవసరపడినపుడు శాసనముకసపడదు ఆకలితో మాడుచున్నవాడు ఎక్కడ ఆహారము దొరకిన అక్కడతినును విశ్వామిత్ర మహర్షి అట్లుచేసెను

మూడవదానివిషయంలో చర్యకష్టమైనది—కానిరెండవదానికి వర్తించినవిషయమేదీనికి నిర్ణయిము— ఆహారమును ఉప్పుచేసినంతమట్టుగా తయారుచేయజాలము— వర్తకులు ఏకమై తాము చేయగలిగినదంతయు చేసినచో దుర్భిక్షమూటి మూటిలో సారనిర్ణయము ఆహారపదార్థముల లభింపజేయుటకు తగినమంచి నియమాలను సూచించి న్యాయముకలిగించుటకు ప్రభుత్వము పనిచేయుట కర్తవ్యము— ఇదిసకాలములో చేయనిచో ప్రతిరోజు కొనము లాటీలు జరుగుచుండగలవు

నాలుగవవిషయంలో, అధికారులు ప్రజలను వారి సామానులను వేళేళ్ళలలోపలి పరిమితికాలములో చోటువిడిచి, యిండ్లను చూపించి అక్కడికి వారలను సామానులతోపాటుగా చేర్చి వారలకు తగినవృత్తి ఏర్పడువరకు జీవనాధారమైనంత కూలినిమ్ముటకు సిద్ధముగనున్నచో తప్ప ప్రజలను ఇపుడున్న చోటనుండి లేచి పొమ్మని అడుగరని నాయనమ్మకము—ప్రజలు లేచిపోవుటకు వేరేచోటు లేనిచో, కాలీ చేయుటకు నిరాకరించి ఫలితముల ననుభవించవలెను—

అయిదవదానివిషయములో ప్రజలుపక్షపాతవర్తనముతో చేయుచర్యలకు లొంగకుండ ఉన్నచో అదితో అగిపోవును— వాటికి లొంగుటకు మనమలవాటుపడియుండుటచేతనే ఈచిక్కులనేకములు సంభవించుచున్నవి— కీ॥శే॥ లార్డు విలింగ్డన్ గారన్నట్లు నిరాకరణకంటె మరియొకమొకసమాధానము అసంభవమైనపుడు ధైర్యముగాని రాకరణచేసి తత్ఫలితమునమనుభవించవలెను"

మహాత్మునితో సంభాషణలు

జూలై నెలగవతేదిన శ్రీ సి—రాజగోపాలాచారిగారు కాయదె జిన్నాగారితో జరిపిన చర్చల సారాంశము గాంధిమహాత్మునికి తెలియజేసిరి—ఆచారిగారితో సంభాషణలందు జిన్నాగారు పాకిస్థాన్ కోరికను గూర్చి పట్టుపట్టినట్లు అనుకొనుచున్నారు

డాక్టర్ రాజేంద్రప్రసాదుగారు అరోజు గాంధిగారితో ఇప్పటి రాజకీయ పరిస్థితిని గూర్చియు వారి నూతనోద్యమమును గూర్చియు చర్చించిరి,

పూర్వపు బొంబాయి ప్రధాని శ్రీ బి—జి, ఖేరుగారు అరోజే గాంధిగారితో నిర్మాణకార్యక్రమమును గూర్చి మాట్లాడిరి

జోధ్పూరు పరిస్థితి విషయమై విచారణచేసి తెలుసుకొనుటకు వెళ్లిన శ్రీప్రకాశుగారు గాంధిగారికి తాము తెలిసికొనినసంగతులను నివేదించినట్లు తెలియుచున్నది—పోరుయత్నముల మూలమున నే సమాధానము కుదురగలదని ఎంచబడుచున్నది

"నేషనల్ హెరాల్డు" ధరావతు నిధికి వసూళ్లు

జూలై నెలగవతేదికి లక్నోలోని నేషనల్ హెరాల్డు ధరావతునిధివసూళ్లు రూ—౪-౨౦౦౦ మీరినదని ఆ పత్రికా సంపాదకుడు ప్రకటించినారు—

ఆ పత్రిక చెల్లించియుండిన రూ ౬౦౦౦ ధరావతును ప్రభుత్వమువారు వశపరచుకొని మరలరూ— ౧౨౦౦౦ మొత్తమును క్రొత్త ధరావతును ప్రభుత్వమునకు ఈక్రొత్త ధరావతుసొమ్ము చెల్లించుటకు గాను ప్రజలనుండి విరాళములకై "నేషనల్ హెరాల్డు" పత్రిక డైరెక్టరులు విన్నపము గావించిరి— కావలసినసొమ్ముకంటె యెక్కువగా విరాళము అందినందున నిధి వసూళ్లు అపివేయబడెను

అఖిలభారత కిసాన్ సంఘపు పూర్వాధ్యక్షునికి శిక్ష

పోయిన ఫిబ్రవరిలో ముజఫర్పూరు పోషకుసభలో ఒసగిన ఉపన్యాసమునకుగాను భారతదేశరక్షణ నిబంధనల క్రింద జూలైరాతేదిన అఖిలభారత కిసాన్ సంఘపు పూర్వపు అధ్యక్షుడగు శ్రీ శివధేశ్వర ప్రసాదుసింగుగారికి ౧ సంవత్సరము కారాగారవాసశిక్ష విధింపబడెను.

అయుధములతో భారతదేశ రక్షణ

క్రిప్సుగారితో కాంగ్రెసు నాయకులు చర్చించిన పద్ధతి

అ౦డనుదగు "న్యూస్ క్రానికల్" పత్రిక ప్రతినిధి జవహరలాలు నెహ్రూగారి నిదర్శించి కొన్ని ప్రశ్నలడిగిరి—

ప్రశ్న— గాంధిగారి అహింస దేశరక్షణకు అడ్డురాదా?

సమాధానము— దీనికి అహింస అడ్డువచ్చినక్రిప్సుగారు మొదలయినవారు చెప్పిరిగాని అది యెంతమాత్రము నిజము కాదు. మేము ఢిల్లీలో క్రిప్సుగారితో రాయబారములను జరిపినప్పుడు అహింసను గూర్చిన ప్రస్తావనయే లేదు—ప్రజలందరు సాయుధములనుధరించి శత్రువులతో పోరాడు పద్ధతినే అన్నివిషయములయందును మేము క్రిప్సుగారితో చర్చించితిమి—ప్రధానసేనకు సహాయము చేయుటకు పెక్కుకోట్లమంది ప్రజలతో కూడిన ప్రజాసైన్యమును మేము నిర్మించెదమనికూడ మేము క్రిప్సుగారితో చెప్పితిమి—ఇండియాకు స్వాతంత్ర్యమువచ్చి ఇండియాలో జాతీయప్రభుత్వము యేర్పడినయెడల వారు సాయుధములయిన సైన్యములసహాయముతోనే దేశరక్షణమునకు పూనుకొందురని గాంధిమహాత్ముడుకూడ స్పష్టముగా చెప్పినాడు—

బ్రిటను రష్యాల ఒడంబడిక

బ్రిటనురష్యాలు రెండును పూర్తిగా కలిసి పనిచేసినయెడల ఇప్పుడు శత్రువులతో పోరాడుటకును. యుద్ధానంతరము పునర్నిర్మాణము చేయుటకును మిక్కిలి యనుకూలముగా నుండునని నేను కూడ అంగీకరించినాను—కాని యుద్ధము ముగిసిన తరువాతకూడ బ్రిటిషుసామ్రాజ్యములో యిపుడున్న పద్ధతి కొనసాగుటకు యీ ఒడంబడిక ప్రకారము రష్యావారు అంగీకరించినట్లు కనబడుచున్నది మన భారతీయుల మనస్సులలో కొంత యనుమానమును కలుగుట తటస్థించినది"

ఒరిస్సాప్రభుత్వమువారి కలుష ప్రవర్తన

మౌలానా అజాదుగారి ప్రకటన

కాంగ్రెసు అధ్యక్షుడు మౌలానా అబ్దుల్ కలాం అజాదు గారీక్రింది ప్రకటన చేసినారు—

"ఒరిస్సాలో పూర్వము ప్రధానమంత్రిగనుండిన శ్రీ బిశ్వనాథదాసుగారిని అరెస్టుచేయుటకు ఒరిస్సా ప్రభుత్వమువారు ఆజ్ఞను పంపిరని యీమధ్యనే నేను పత్రికలలో చదివినాను—వారిని అరెస్టుచేసిరన్న వార్త యింకను రాలేదు—ఈవార్త ఈనిమిషములో కటకమునుంచి కలకత్తాకు టెలిఫోను మార్గముగా వచ్చుచుండవచ్చును— ఉత్కళములో కాంగ్రెసువారిలో చాలామంది ఒకరితరువాతఒకరిని అరెస్టుచేయుచున్నారు—దాసుగారిని అరెస్టుచేసినచో అదిఅనరుసలోనే చేరగలదు—

దీనికంతయు ముఖ్యకారణము ఒకటిగలదు—అత్యధిక సంఖ్యాకులసహాయములేని క్రొత్తమంత్రివర్గమొకటి ఏర్పడినది— ఈభారమును తొలగించి వేయవలెనని రాష్ట్రమంతయు తొందరపడుచున్నది—రాజ్యాంగవిరుద్ధమైన పద్ధతిని బలపరచుటకు శాసనసమ్మతమైన పద్ధతి కూడకనపడనందున యీమంత్రివర్గము తొలగింపబడకుండనుండుటకు వారికి మరికొంతగడువు లభించినిమిత్తము వారు చాలా కల్మషములైన యుక్తుల నవలంబించుచున్నారు,"

ప్రకటన హర్రాజు
మామిల అబ్కారి
సికింద్రాబాదు

సమస్తజనులకు తెలియపరచడమేమనగా అబ్కారీ శికింద్రాబాదుయొక్క కల్లు, సారాయి పైరకు మరియు సర్కారీ వ జాగీరి చెట్లయొక్క హర్రాజు ౧౩౫౨ సాలుగురించి తారీకు చ॥౧౨ వ ౧౩ వ హ శేవరు ౧౩౫౧ సాలు బదస్తూరు మొహతమీము అబ్కారి శికింద్రాబాదు గృహము నెం. ౧౩౯ అలక్జాండర్ రోడ్ శికంద్రాబాదు నియమింపబడినది.

యిద్విషయములో యేమైన అంశములు విచారించదలచిన యెడల ఆఫీసులో తెలుసుకోవచ్చును.

మొహతమీము
అబ్కారీ శికింద్రాబాదు

జెమియత్ ఉల్ ఉలేమ అధ్యక్షుని అరెస్టు

సంయుక్తరాష్ట్ర ప్రభుత్వపు విధానమునకు అజాదుగారి ఆక్షేపణ

అఖిలభారత జమయతుల్ ఉలేమాసంఘపు అధ్యక్షుడగు మౌలానా హుసేన్ అహమద్ మదానీగారిని అరెస్టుచేసినందుకు ఆక్షేపించుచు కాంగ్రెసు అధ్యక్షుడు మౌలానా అబుల్ కలాం అజాదు గారిట్లు ప్రకటనచేసినారు—

"జాతీయ సేవకులకు ప్రతికూలముగా సంయుక్తరాష్ట్ర ప్రభుత్వమువారు అవలంబించిన పద్ధతి వారు కేవలమాత్రమైనను జనదాటునట్లు కనపడదు—దానిప్రకారమే మౌలానా మదానీగారిని వారు అరెస్టుచేసినారు—పంజాబులో జంగులో హిందూ ముసల్మానుల ఐకమత్యమును గురించిన సభకు అధ్యక్షతవహించుటకు మదానీగారు వెళ్లుచుండగా షహరాన్పూరు రైలుస్టేషనులో వారిని అరెస్టుచేసిరి—వీరిదగ్గరకిచ్చిన కొన్ని ఉపన్యాసాలనిమిత్తమై వీరిని అరెస్టుచేసినదిల్లీనుంచి నేడు నాకు తెలిసింది. పోయినలో తెలుపబడెను—ఈకోవాలో ఉపన్యాసాలనిమిత్తము రాజకీయనాయకులను అరెస్టుచేయుటలో ప్రభుత్వమువారినిజోద్దేశ్యమును నకందరికిని బాగా తెలిసియేఉన్నది—

ఇండియాలో ముసల్మాను మతగురువులలో మౌలానా మదానీగారు అగ్రగణ్యులుగానున్నారు—ఇండియాలో దేవబందులోనున్న ఉలూమును దేశ దేశములలో ఇస్లామియ విద్యాపీఠమునకు మౌలానా—నీగారు ప్రిన్సిపాలుగానున్నారు—వీరి శిష్యులు దేశములో దేశమందంతటను గలరు—వీరిశిష్యులులక్షలకొలది ముసల్మానులకు మతగురువులుగానున్నారు—ఇండియాలోని ముసల్మానుల అమత సంఘములన్నిటిలోను జమియత్ ఉలేమా సంఘము పెక్కువగొప్పది—మౌలానా మదానీగారు రెండేండ్లనుండి యీసంఘమునకు అధ్యక్షుడుగానున్నారు—అకస్మికముగా వీరిని అరెస్టుచేయుటకు తగిన కారణమేదియో కనబడలేదు—నాకు కనపడలేదు— నాకు తెలిసినంతమట్టుకు మౌలానా మదానీగారు దొరతనమువారికి తొందరలు కలిగించేయేపనిని చేసియుండలేదు—వీరు మతకాలమునంతను సాధారణముగా తమకళాశాలలోని విద్యాసంబంధమైనపనులనిమిత్తమే వినియోగించుచుందురు—అందువలన బహిరంగసభలకు వచ్చుట వీరికి తీరుబడి యుండదు—రాజకీయాందోళనచేయుట సహజముగా వీరిస్వభావమునకు సరిపడదు రాజకీయములనుగురించి తన అభిప్రాయములను వీరెల్లప్పుడును నిగ్రహముతోను, జాగ్రత్తగాను శాంతముగాను వెల్లడించుచుందురేగాని ఉద్రేకముతో అతివాదములతో యెన్నడును వెల్లడించరు—ఇటువంటివారినికూడా అరెస్టుచేయుటకు రాష్ట్రీయప్రభుత్వము వారు వెనుదీయనందున ఆ ప్రభుత్వము వారి అభిప్రాయమేమో స్పష్టముగా తెలియుచునేయున్నది—

వాడపల్లి వద్ద పడవ ప్రమాదము

రాజమహేంద్రవరం

అత్తిలి నుండివచ్చుచున్న ప్యాసింజరు మేయిలుబోటు నిన్న ఉదయము వాడపల్లి రేవు వద్ద గోదావరినదిలో తీవ్రమగు గాలికి లోనై మునిగిపోయినదని తెలియుచున్నది, ఎంతమంది ప్రయాణీకులు అపదలలోనుండిరో స్పష్టముగా తెలియుటలేదు, అందుమ జీవించినవారిసంఖ్య తెలియుటలేదు, సుమారు ౪౦మంది వరకు చనిపోయిరనిపదంతి గావున్నది—౧౫మంది గజీవులై రేవుచేరిరని తెలియుచున్నది

ఆంధ్రపత్రిక

గ్రామస్థులు ముగ్గురు హర్లను చంపుట

సింధురాష్ట్రములో పెరుమాల్ గ్రామము సమీపంలో ఒక గ్రామమందు ౧౨మంది హర్లు దోపిడికై రాగ గ్రామస్థులు కర్రలు గదలు పట్టుకొనిపోరాడి ముగ్గురు హర్లను చంపిరి— ఒక గ్రామస్థుడు చంపబడెను— ౭ గురు గ్రామస్థులకు గాయాలయ్యెను— హర్లు చనిపోయిన ముగ్గురి శవాలు తీసికొనిపోయిరి— గ్రామస్థులు వెంటతరుముగా ఒక శవమును క్రిందపడవేసి పారిపోయిరి— పోలీసులకు ఈసమాచారము తెలుపబడగా పోలీసు సబ్ ఇన్స్పెక్టరు గారు కొందరు మిలిటరీ వారితో వచ్చి ఖాన్ బహదూర్ గారిసహాయముతో హర్లవెంట బడి తరుముకొనిపోసాగిరి— హల్లా గ్రామమువద్ద జూను ౨౭ వతేదిన రగమందిహర్లు స్త్రీలతో సహా అరెస్టు చేయబడిరి

మహాత్ముని నూతనోద్యమ అంతరార్థము.

డాక్టర్ పట్టాభిగారి వివరణము

డాక్టరు భోగరాజు పట్టాభిసీతారామయ్య పంతులుగారిని మదరాసులో త్రీబాగ్‌లో ఆంధ్ర పత్రిక ప్రతినిధి సందర్శించి గాంధిగారి నూతనోద్యమమును గురించి ముచ్చటించగా పంతులుగారీ క్రిందిసమాధానములు సెలవిచ్చిరి-

ప్ర —బ్రిటిషువాళ్ళు తనసూచన నంగీకరిస్తే యుద్ధం ముగుస్తుందేమోనని గాంధీగారనటంలో అర్థం సెలవిస్తారా?

స — ఉద్ధతులు ఇండియాకోసం పోటాడు తున్నారు- భారతదేశ నాగరకత బహుప్రాచీన మైనది- భారతదేశ ప్రజాపారముచే పకాళ్లానం పదలకంపమైన అపారద్రవ్యాలసంపత్తి పారిశ్రామికదేశాలన్నీ చాలగకోరుతూ ఉంటాయి- బ్రిటిషువాళ్ళు ప్రత్యేకంగా దీన్ని గుత్తకుగొన్నట్లుగ అనుభవిస్తూఉండటం వాళ్లకుసహజంగ ఉర్ష్యను ద్వేషానికి వైమనస్యానికి కారణమౌతోంది- ఈ ప్రత్యేకానుభవం బ్రిటనుఎప్పుడైతే వదలుకుంటుందో అప్పుడే ఇండియా స్వతంత్రదేశమౌతుంది- ఇప్పుడు ప్రపంచంలో అన్నిదేశాలకు సమానహక్కు ఉంటుంది- అప్పుడీయుద్ధకారణం తొలిగిపోతుంది- ఇతరఉద్దేశ్యాలుఉండవచ్చు యుద్ధంఇతరప్రాంతాలకుతరలవచ్చు- అయా ప్రాంతాలకే సంబంధించిజరుగవచ్చు- యుద్ధం ఐరోపాఖండంలో మాత్రమే జరుగుతూఉంటే దానిపరిష్కారం సులభమౌతుంది ఇప్పుడు ఇండియాను ప్రపంచానికంతకు యుద్ధరంగంగా మార్చివెయ్యాలని అమెరికనులఅంతరంగ అభిలాష గకనిపిస్తోంది- ఇందుకు తామూ ద్రవ్యాన్ని యుద్ధ సామగ్రినిసగఫరాచేసే హోతలుగా తలచుకున్నారు- ఇండియా అంగబలంసమకూర్చాలని వాళ్ళ కోరిక- ఇండియామనుష్యబలాన్ని సమకూరుస్తూ అమెరికాఆయుధద్రవ్యాలను అందిస్తూ యుద్ధంనడుపుతూఉంటే యుద్ధందీర్ఘకాలంనడవ వచ్చు ఈయుద్ధరంగంనుంచి ఇండియా ఎప్పుడైతే తొలగిఉంటుందో యుద్ధంస్వల్పకాలంలో తేలిపోవచ్చు-)

ఇది బ్రిటిష్ వారిని కలవరపెట్టడం కదా!

(ప్ర —'క్విట్ ఇండియా' అనటమే బ్రిటిషువాళ్ళను కలవరపరచడం గాదా?

స —బ్రిటిషువాళ్లిక్కడ ఉండవలచి సామ్రాజ్యమును శాశ్వతముగఉండుపనిశ్చయించి ఈదేశ గాడుకాలనీలనుతిరిగి సామ్రాజ్యమునకు సంపాదించమనిచెప్పటయు అమెరికాగారు ఆంగ్లో-అమెరికన్ కామన్వెల్తును స్థాపించెదమనుటయు జెనరల్ ఆలెగ్జాండరు ఖర్మానుతిరిగి సామ్రాజ్యమునకుచేర్చెదమనుటయు పాలిఫాక్సుప్రభువు రాబోయేశాంతి ఒడంబడికలు ఖర్మనీయొదల ఔనను గమంశలౌననిచెప్పుటయు జరిగేటట్టయితే బ్రిటిషువారికి కలవరమే- బ్రిటిషువారు చిరస్థాయిగ సామ్రాజ్యవాదులై ఉండవలెనని అంగీకరించి వారిని కలవరపరచకూడదని గాంధీగారనటంలేదు-బ్రిటిషువాళ్ళు సామ్రాజ్యతత్వమునువదులుకొన్నవాళ్లయితే ప్రతిదేశమునకుస్వరాజ్యమునంగీకరించిన వారైతే వారిక్కడ్నప్రభుత్వమును జరుపుటకు వీలులేదనే గాంధిగారివాదన- ప్రభుత్వం జరుపకూడనివారు ఆయుధ్యమునిపట్టుపడితే వారినికలవరపరచకూడదన్న తత్వమునిలవలేదు- అట్లాగాక సామ్రాజ్యతత్వమునువదలి ఎవరిదేశంలో వారువక్కగాస్వయంపంపూర్ణత స్వయంపాలనం స్వయంరక్షణమూచేసుకో దలచినచో ఈయుద్ధమూ అవసరంలేదు- బ్రిటిషువారు సుఖంగా బ్రిటనులోనుండవచ్చును- ఇండియా అస్వాతంత్ర్యమునుంచి తొలగించవచ్చును)

చైనా- రష్యాల తేడా

ప్ర -గాంధీగారాయనప్రకటనలలో ఎంతసేపూచైనామాటే గాని రష్యాప్రసక్తి అంతగతేకపోవడం ఎందుచేత?

స -మొట్టమొదట అదాము నెహ్రూతో సంభాషణజరిగినతర్వాత చీనా రష్యాలరెంటిసంగతీకూడా చెప్పారు- రానురాను చీనామాటనే ఎత్తుకుంటున్నారు-ఒక్కరష్యాను వదిలేశారని అడుగుతారే! డాన్జింగు పోలండు జెకోస్లోవేకియా, యుగోస్లావియా గ్రీసు,క్రీటు,మొదలైనవాటినిగురించిఎత్తుకోలేమనిఅడుగలేమిమీరు మీమనస్సుల్లోకూడా ఆ రష్యాభూతం ఆల్లాడుతూ ఉన్నది-వాస్తవమేమనగా చీనామనవలెనే పరరాజ్యాధీనమై కొంతప్రాంతము పోగొట్టుకొని మరికొంతప్రాంతమును పోగొట్టుకొనుచు, జర్మనీ ఫ్రాన్సు ఇంగ్లండు మున్నగుదేశములయొక్క వర్తకమాయులకులోనై, రేవుపట్టణములనుపోగొట్టుకొని అవస్థపడుతూవున్నదేశం చీనామనవలెనే ప్రాచీనసభ్యతగలదేశం- మనబౌద్ధమతమునకు ఆకరమైనదేశం-ఒకవిధముగా మనబిడ్డ- ఒకవిధముగ మనసోదరి-మనకుచీనాకుఉన్న సంబంధబాంధవ్యము రష్యాతో మనకుండాలు- రష్యాతో మనకుకలిగినపొత్తు ఇటీవల కమ్యూనిజం ద్వారా కలిగవలెనన్నపొత్తు-ఈయుద్ధం ప్రజాయుద్ధమని వాదించుతత్వమునకు ఆధారభూతమైన పొత్తు-అదిమనం అంగీకరించలేదు-మనము కోర్కె రష్యాను పాడవుకొవడమే గాని రష్యాదృష్టిలో మనమెంత వలుసుగానైనా కన్పించినట్లుతోచదు- జాకైతేవదీన రష్యాలో స్టాలినిచ్చిన ఉపన్యాసంలో ఇదిజాతీయయుద్ధమని చెప్పినాడు-నిన్న గాక మొన్న మాల్గావు ఇంగ్లండుతో సంధిచేసుకోవడం బ్రిటిషుసామ్రాజ్యముయొక్క అంతరంగిక విషయములలో జోక్యంకలిగించుకోమని ఒడంబడికలోనున్న నిర్ణయమును నొక్కిచెప్పినాడు-ఆంగ్ల సామ్రాజ్యంలోని అంతరంగిక విషయంఏమిటి! ఇండియాయే! ఇండియాయొక్కగతే! ఇండియాయొక్కస్వాతంత్ర్యమే, జ్ఞాపకంతో తెమ్పుకొండి-అట్లాంటిక్ ప్రణాళిక అనంతరం మిస్టర్ చర్చిలు కూడ ఇండియాకుఅదివర్తించదా అనిఅడుగగా అది బ్రిటిషు సామ్రాజ్యములోని అంతరంగిక విషయమని చెప్పినాడు-అచిలుకపలుకులే మాల్టావు పలుకుతున్నాడు-అభావే వాడుతున్నాడు-"అఫేర్స్" మోగిస్తున్నాడు-అటువంటి రష్యానుగూర్చి గాంధీగారుమాట్లాడుటంలేదని మీరు పెదవి ఎత్తుతున్నారు-

(ఆ-ద్రపత్రిక)

అమెరికాపరిశ్రమల నాశానికై నాజీలకుట్ర

న్యూయార్కు, జూలై ౨౯ -

జర్మను జలాంతర్గాములనుండి దిగినామంది జర్మనుఏజెంట్లు అమెరికాను నాగాపిరిందరినిఅమెరికా గూఢచారిశాఖ వారుపట్టికేసిరని అమెరికాగూఢచారిశాఖాధిపతి ఎడ్గార్ హూవర్ గారుచెప్పిరి- వీరిలో జర్మనులు జూన్ ౧౩వ తేదీని లాంగ్‌ఐలాండులో దిగిరట తక్కినవలురు ఫ్లారిడా యందలి జాక్సన్ విల్లీ సముద్ర తీరమునదిగిరి-వీరందరు యిప్పుడు జైలులోనున్నారు-వీరు రెండుజలాంతర్గాములలో అట్లాంటిక్ మహాసముద్రము దాటిరి- ఈజలాంతర్గాములు పోయిన వేమాసాంతమున ప్రాన్సునుండి బయలుదేరెను-ఈ జలాంతర్గాములు అమెరికాతీరమునకు ౫౦౦ గజములలోనాగెను వానినుండి వీరు రబ్బరుబోటులో తీరమునకువచ్చిరి

రెండుసంవత్సరములపాటు ద్రోహకార్యములు చేయుటకు సరిపోవునన్ని సాధనలు, ప్రేలుడు ద్రవ్యములు వీరివద్దనుండెను-టైమ్ క్లాక్ బాంబులు, నీముబొగ్గుముద్దలవలె నగపడు చిన్నవల్లని బాంబులువీరివద్దనుండెను అమెరికనుఅధికారులు ప్రశ్నింపగా తాము నాశముచేయదలచినయుద్ధ ఫ్యాక్టరీలు, రైల్వేలు, జలదారులు,వంతెనలే కోవారు పేర్కొనిరి 'బల్లినుపాఠశాల'లో మంచిశిక్షణమును పొందిఅమెరికాలోని ఫ్యాక్టరీలు రైల్వేలుమున్నగువానిని నాశముచేయుటకువచ్చిరి

మొదటినలుగురివద్ద గంకేలడాలరులుండెను అందుమరిమ్పులక ఈద్రవ్యము వారు తెచ్చిరి- తక్కినవలుగురివద్ద ౫౦ వేల డాలరులుండెను-వీరివద్ద కనపడినబాంబులు ప్రేలుడుసామగ్రిఅపారమైనదిగానుండెను-అమెరికాలో ద్రోహకార్యములుచేయుటకై తాముచాలాదాగత్తగా అతివివేకముగా ప్లానులువేసికొనివచ్చితిమని అంగీకరించిరి-ఈ ప్లానులనెట్లు నిర్వర్తింపవలెనో ప్రాగ్‌నగరంలో వీరికిముందుగానేర్పిరి

వీరందరు ఇదివరకుఅమెరికాలో నుండిపోయినవారే-వీరిలోఒకడు అమెరికాపౌరసత్వమునుసంపాదించినవాడు-ఒకడు అమెరికాలోపుట్టినవాడు-రైల్వేస్టేషనులలోను పొమ్మగిలోనాములలోను బాంబులుపెట్టి ప్రజలకు భీతావహములుగలేయుటకువీరు సంకల్పించుకొనిరి-

ఈ దుష్కార్యములందు వీరిసహాయులుచేయుచున్న చాలమందిని గూడ అధికారులు అరెస్టు చేసిరి-

వీరిలో కొందరు చికాగోకు వెళ్ళిరి- చికాగోలోవారిని అమెరికనుఅధికారులు పట్టుకొనిరి న్యూయార్కు నగరమధ్యభాగమునవున్న గొప్పరైల్వేస్టేషను నాశముచేయవీరుతలపెట్టిరని తెలిసి న్యూయార్కు ప్రజలు ఆశ్చర్యచకితులైరి-ఈ స్టేషను దేశములోనున్న గొప్పరైల్వేస్టేషనులలో నొకటి-దేశమునకంతటికి చాలా ముఖ్యమైనది-నైగారాజలపాతమువద్ద విద్యుచ్ఛక్తియంత్రములనుగూడవీరు నాశముచేయదలచిరి-

---

చందా వివరాలు
సమ చందా 2 పౌలీ రూపాయిలు
ఆరునెలలకు „ [illegible] „
బ్రిటిష్ ఇండియాలో సంవత్సర చందా [illegible]
విదేశములకు [illegible]
పాతపత్రిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక
Golkonda Patrika

The only popular paper that reaches the masses in the Dominions
Best Medium For Advertisement

Volu 17 — No 18 | Published on every Monday and Thursday — Hyderabad Dn. | 6–7–194

లిబియాయుద్ధమునుగురించి పార్లమెంటు చర్చ

తుదకు చర్చిల్‌గారి పక్షవిజయము

బ్రిటిషు పార్లమెంటు కామన్సుసభలో జూలై [illegible] లిబియాలో బ్రిటిషువారికి సంభవించిన [illegible] మునుగురించి అభిశంసనచర్చ జరుగుచున్నది. [illegible] సర్ జాన్ వార్డులావుమిల్ గారు [illegible] అవిశ్వాసతీర్మానము ప్రతిపాదించవలెనని ప్రయత్నము జరిగినది. కానిచర్చిలు [illegible] ప్రపంచము [illegible] అందువల్ల [illegible] అనిచెప్పిరి.

[illegible] అవిశ్వాసతీర్మానము సర్ జాన్ వార్డులామిల్సుగారు ప్రతిపాదించుచు [illegible]

[illegible] యుద్ధము [illegible] మనము ప్రమాద [illegible] యుద్ధరంగములోని [illegible] ప్రతిపాదక [illegible] యుద్ధవ్యవహారం [illegible] నిర్వహణము [illegible]

మొదటితప్పు

ఈయుద్ధంలో చేసిన మొదటితప్పు ప్రధాన మంత్రి [illegible] యున్నది. [illegible] పూర్తి కాలమును వినియోగించునట్టి [illegible] సేనాను [illegible] అవసర [illegible] కేంద్రవ్యవహార నిర్వహణమున [illegible]

[illegible] అమెరికా [illegible] మనము సింగపూరును పోగొట్టుకొన్నాము-[illegible] యుద్ధంలోనేవర్మా [illegible] బర్మాను పోగొట్టుకొన్నాము-

[illegible] ప్రభుత్వము పరాజయముమునకు ప్రచార [illegible] మగానూర్చినది-యథార్థములో అపరాజయము సంపూర్ణమైనక్యాంగభంగమే- ఎల్లప్పుడును మన [illegible] ఓడిపోవుచుండుటకు ఏమి కారణము [illegible] తెలుసుకొనుచున్నాము- ఇంతవిశ్వవ్యాప్తిస్థితికి మనను తెచ్చిన మన పద్ధతులలో, మనతంత్రములలో, మనపరిస్థితిలో ఏమి లోపములని తెలుసుకొనుచున్నాము-

[illegible] లిబియా యుద్ధములో విజృంభించిన జర్మనుమాన్యు [illegible] మనకు తెలిసినదే-[illegible] శత్రువు [illegible] బ్రిటిషు ప్రజలు [illegible] బ్రిటిషు ప్రభుత్వము [illegible] (హార్ఘ్యనులు) [illegible] విమానములు, [illegible] లు, మందుసామగ్రిని ఎక్కువగా పంపుట [illegible] సరియైన ఆయుధాలు అసలుండినవా?

[illegible]గారు

[illegible] ప్రభుత్వము ఇట్లన్నాడు —

"[illegible] చర్చిలుగారిది, [illegible] ఇంకొకపరాజయముకలిగి [illegible] చర్చిలుగారు అందుకుబాధ్యుడుకాడని [illegible]!

[illegible] పరాజయపరంపరలు ఇంకా సాగి వస్తున్నచో అప్పటికినిఈప్రభుత్వమంతయు [illegible] చర్చిలుగారుగొప్ప [illegible] ఈప్రభుత్వమురద్దుచేసి [illegible] మంత్రిమండలిలో ఒకరినిక్రొత్తప్రభుత్వము ఏర్పాటుచేయవలసినదనికోరి, [illegible] అందులోచేరవలసినదని నేనుచర్చిలుగారిని కోరుచున్నాను-"

[illegible] ప్రభుత్వపై దెబ్బ

[illegible] ప్రభుత్వమునకు "[illegible]" [illegible] "[illegible] ప్రభుత్వ బుద్ధిపూర్వకముగా [illegible] పనిచేసినాడని [illegible] అప్పుడప్పుడువచ్చుచున్నది- ప్రభుత్వసభ్యులు [illegible] వారిని పార్లమెంటులో బహిరంగముగానిందించే [illegible]

[illegible] ప్రభుత్వ విషయంలో బాగా గతికియున్నది"

లండన్, జూలై [illegible] ఓటుకు పెట్టబడిన అభిశంసన తీర్మానము వీగిపోయినది

లండన్ జూలై [illegible]

చర్చిల్‌గారు [illegible] "[illegible] యుద్ధంతర్వాతయుద్ధాన్ని ఓడుచున్నారు-" అని విశ్వాసరాహిత్య తీర్మానంపై రెండవనాటచర్చను ప్రారంభిస్తూ కార్మికపక్ష సభ్యుడైన [illegible] బెవాన్ అన్నారు.

"[illegible] యుద్ధవ్యూహాన్ని గురించి ఆదిలో చేసినం [illegible] చర్చిలుగారు అందరికంటె ఎక్కువగా చేసినారు [illegible] యుద్ధ [illegible] నుంచి [illegible] యుద్ధవ్యూహాన్ని గురించి ఆదిలో [illegible] యుద్ధవ్యూహాలను చేస్తున్నాము-[illegible] యుద్ధవ్యూహాల కారణంగా, పనికిరాని యుద్ధపరికరాలను ఉత్పత్తిచేస్తున్నాము-మరియు [illegible] విమానాలు, [illegible] విమానాలు లేకపోవుటకు ఇదే కారణం" అని బెవాన్‌గారనిరి

[illegible] ప్రసంగించినమీదట, విశ్వాసరాహిత్యతీర్మానాన్ని ఖండిస్తూ ఎక్కువమంది సభ్యులు ప్రసంగించిరి

తీర్మానమును సమర్థిస్తూ ప్రసంగించినవారిలో [illegible] యుద్ధమంత్రి హోర్ బెలిషా గారు అయన ప్రసంగంలోని [illegible]

"[illegible] తృణీకరిస్తే మనకు పరాజయంతప్పదు

మనం మనసాంకేతికాధిక్యతను రక్షించుటకై పోరాడుచున్నాము- పోగొట్టుకొనిన మనవారస [illegible] పోరాడుచున్నాము [illegible] మన [illegible] అనిచెప్పి [illegible] జర్మనులు [illegible] అని హోర్ బెలిషా ప్రశ్నించెను-

లిబియారంగములోని బ్రిటిషుసైన్యం [illegible] యుద్ధపరికరాలు కలిగియున్నదని చర్చిల్‌గారుఇంతకు పూర్వంచెప్పిన ప్రకటన నిరాధారమైనదిగా ప్రస్తుత సంఘటనలనుబట్టి తేలుతున్నదనికూడా బెలిషాఅన్నారు-

"[illegible] ఏమికానున్నదో ఆలోచింత [illegible] నాకుకలవరంలేదు-[illegible] నాకు [illegible] సామ్రాజ్యాన్ని [illegible] ఏమిజరుగనున్నదో" అని బెలిషాగారుతుగించిరి-

బుల్లెటెన్ నం. ౨౫

ఉపన్యాసకేంద్రములలో బ్యాడ్జిలును సర్టిఫికేటులును పంచిపెట్టబడును ఈ క్రిందికేంద్రములలో శిక్షణ పొందినవారు తమతమ కేంద్రములకు శుక్రవారం జూలై [illegible] తేదీనాడు సాయంకాలం [illegible] గంటలకు రాగోరెదరు.

మహబూబియాబాలికాపాఠశాల	—మిస్ ఖాన్సన్
లేడీ హైదరీ క్లబ్	—మిస్ ఖాన్సన్ హుసైన్
దారుష్షిఫా	—[illegible] బేగమ్
లేడీస్ క్రియేషన్ క్లబ్	—మిసెస్ సుబ్బారావు
ఫోటిసరాయి_హాం హైస్కూలు	—మిసెస్ అబ్దుల్ హమీద్
వై డబ్ల్యు. సి. ఏ	— మిసెస్ హార్ బ్రౌన్

నం [illegible]
[illegible]

బుల్లెటెన్ నం ౨౬

బాడ్జిలు ఈ క్రింది కేంద్రములలో పంచిపెట్టబడును ౧౦ జూలై [illegible] శుక్రవారం సాయంత్రం [illegible] గంటలకు

హైదర్‌గూడ	మిసెస్ [illegible]
హైదర్‌గూడ	మిసెస గిబ్స్
రెడ్ హిల్స్	మిసెస్ [illegible]
రాజా ధర్మకరణ్	[illegible]
ముషీరాబాదు	మిస్ట్రెస్ [illegible]

ఈ క్రిందిపాఠశాలలో ఆయాసంస్థల ప్రధానోపాధ్యాయుల ద్వారా

గరల్స్ ఇండస్ట్రియల్ స్కూల్	మిసెస్ బాకర్ అలీఖాన్,
గోషామహల్ మిడిల్ స్కూల్	మిస్ షరాఫ్
[illegible] హైస్కూల్	[illegible] బేగమ్,
మదిరిసహాలా హైస్కూల్	మిసెస్ [illegible]

శ్రీబిరారుయువరాణి నగరసంరక్షణ మహిళా దళము

బుల్లెటిన్ నం. 22.

ఆనరబుల్ ఆర్గనైజింగు సెక్రెటరీగా నుండిన లేడీటాన్కరుగారు హైదరాబాదు విడిచిపెట్టి వెళ్లుచుండుట మహిళా దళమంతటకును సంతాప జనకమైనది మహిళాదళముయొక్క ప్రణాళికను తయారుచేసినది లేడీటాన్కరే ఈదళ వ్యవహారములకామె తమ సర్వశక్తులను తమ పూర్తికాలమును వినియోగించిరి ప్రారంభంలో వారిమంచిసంఘటనవల్లనే మహిళాదళము ఇంతగా అభివృద్ధి పొంది ప్రశంసలనుపొందెను-

ఇప్పుడు దళమునకు మిసెస్ గ్రిగ్సన్ ఆనరరీ ఆర్గనైజింగు సెక్రటరీగా పనిచేయును- ఒక ఆర్గనైజింగు ఆఫీసరుకూడ నియమింపబడును

బుల్లెటిన్ నం. 23

మహబూబియా బాలికలపాఠశాల ప్రధానోపాధ్యాయినియగు మిస్ జె ఎమ్ లిన్నెల్ మహిళాదళముయొక్క ఆర్గనైజింగు ఆఫీసరుగపనిచేయుటకు పాఠశాలయొక్క బోర్డుఆఫ్ గవర్నరులు అంగీకరించిరి ఆమె ప్రతిగృహ ధర్శనము, ఉపన్యాసములు, జిల్లాలలోసంఘటన కార్యములకు సంబంధించినపని చేయును

సాధారణ ఏ-ఆర్-పి సభ్యత్వ — ఉపన్యాసములు

[illegible]—లేడీహైదరీక్లబ్—26 అమర్దాదు 51ఫ
ఇంగ్లీషు—మహబూబియా—31 „ „
తెలుగు—[illegible] క్లబ్ 1 [illegible]

సాయంకాలం 5 గంటలకు కౌన్సిల్ సభ్యులు పరీక్ష చేయుదురు

బుల్లెటిన్ నం. 24

కౌన్సిల్ రాబోవునెల సమావేశమగును అప్పటికి దళసభ్యురాండ్రెల్లరును బాడ్జిధరించుటకు కావలసినశిక్షణమును పొందుదురనియే ఆశించుచున్నాము బాడ్జిలను శ్రీయువరాణీగారుదయతో ప్రసాదించిరి. శిక్షణ పొందినవారు రాబోవువారములలో బాడ్జీలను పొందుదురు, ఇవిఎక్కడెక్కడ పంచిపెట్టబడునో తరువాత బుల్లెటినుమూలమున

Printed and Published by G. [illegible] Reddy at the Golkonda Power Press Hyderabad Dn. Editor S. [illegible] Reddy B. A. B. L